Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి: 4 సంచిక: 166
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
గురువారం 08, ఫిబ్రవరి-2024
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## శివబాలకృష్ణ కస్టడీ విచారణ పూర్తి



3లో..




## మెట్రోలో ప్రయాణించిన రాష్ట్రపతి ముర్ము

### విద్యార్థులతో ముచ్చటించి ధైర్యం చెప్పిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7 : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం మెట్రోలో ప్రయాణించారు. ఇవాళ ఉదయం ఢిల్లీ మెట్రో వద్దకు చేరుకుని టికెట్ తీసుకుని ట్రైన్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పరీక్షల సమయం కావడంతో ధైర్యంగా ఉండాలని, ఒత్తిడికి లోనుకాకుడదని సూచించారు. పరీక్షల్లో మంచి ప్రతిభ చూపేందుకు సూచనలు చేశారు. ఆ తరువాత పలువురు ప్రయాణికులతో మాట్లాడారు. రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆ హోదాలో మెట్రోలో ప్రయాణించడం ఇదే తొలిసారి. నిత్యం రద్దీగా ఉండే దేశ రాజధాని దిల్లీలోని మెట్రో రైల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రయాణించి ఆశ్చర్యపరిచారు. ఆమెను చూసిన ప్రయాణికులు సంభ్రమాశ్చర్యాల్లో మునిగి తేలారు. భారీ భద్రతతో కూడిన కాన్వాయ్‌ను వదిలి సామాన్యురాలిలా కొంతసేపు మెట్రో రైలులో ప్రయాణించారు. విద్యార్థులతో ముచ్చటించారు. రైల్లో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ వికాస్ కుమార్ ఉన్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. రాష్ట్రపతి భవన్ కు సమీపంలో ఉన్న సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్‌ను ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము బుధవారం సందర్శించారు.

# దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ కుయుక్తులు

- ఉత్తరం..దక్షిణం అంటూ విభేదాల సృష్టి
- మా రాష్ట్రం..మా టాక్స్.. మా వనరులు అంటే ఎలా
- దేశంలో అస్థిరతను సృష్టించిందే కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్‌కు 40 సీట్లు రావాలని కోరుకుంటున్నా
- దేశాభివృద్ధితోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం
- రాష్ట్రాలకు ఇతోధికంగా నిధులు అందిస్తున్నాం
- రాహుల్ స్టార్టప్ పనిచేయదంటూ పరోక్ష వ్యాఖ్యలు
- గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత మాది
- రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం
- కాంగ్రెస్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి7 : దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ పార్టీ అవాస్తవ కథనాలను సృష్టిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దుయ్యబట్టారు. కాంగ్రెస్‌వి కాలం చెల్లిన సిద్ధాంతాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ప్రధాని బుధవారం రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ప్రసంగంపై కొందరు అభిప్రాయాలు చెప్పారు. మరికొందరు విమర్శించారు. గతంలో నా ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. వారు నా మాటలు వినేందుకు సిద్ధంగా లేరని తెలుసు. విపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే జవాబుదారీ. ఆ పార్టీవన్నీ పనికిరాని మిగతా 3లో..

## నేటినుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు



2లో..

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- సమావేశాల నిర్వహణపై స్పీకర్ సమీక్ష
- మంత్రులు అందుబాటులో ఉండాలని సూచన

## డ్రోన్ పైలట్లకు అత్యాధునిక శిక్షణ

- రిమోట్ సెన్సింగ్ తెలంగాణ ఎంవోయూ
- సిఎం రేవంత్, ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ సమక్షంలో ఒప్పందం



2లో..

# మనది ఎప్పుడూ ప్రజాపక్షమే

- రెండు నెలలైనా హామీలు పట్టని కాంగ్రెస్
- జనగామ సమీక్షలో హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి7 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జనగామ అంటే అమితమైన ప్రేమ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి ప్రస్తావన తెస్తుంటారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనగామలో గులాబీజెండా ఎగురవేసిన సైనికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జనగామ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలతో బుధవారం జరిగిన సమావేశంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనకు ఉద్యమాలు, అరెస్టులు కొత్త కాదని స్పష్టం చేశారు. చంద్రబాబు, వైఎస్ హయాంలో నిర్బంధాలను చూసిన గడ్డ ఇది అని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా.. మనది ఎప్పుడూ ప్రజాపక్షమే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేటికి 60 రోజులు పూర్తయ్యిందని హరీశ్‌రావు తెలిపారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారని తెలిపారు.



రూ.4వేల పింఛన్ ఇస్తామని ఊదరగొట్టారని.. కానీ ఉన్న రెండు వేల పెన్షన్‌ను కూడా కట్ చేశారని విమర్శించారు. మిగతా 3లో..

## ఎన్నికల ముందు కెసిఆర్ కొత్త డ్రామాలు

- గతంలో కృష్ణా ప్రాజెక్టులపై నిద్ర పోయారు
- రాయలసీమ ప్రాజెక్టులు కట్టుకునేలా మిన్నకున్నారు
- మంత్రి జూపల్లి కృష్ణావు ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి7 : కేసీఆర్ కొత్త నాటకానికి తెర తీశారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కృష్ణా జలాలపై మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమం చేస్తామని బీరాలు పలికారని, తప్పు చేసిన వారే భయపడుతారని అన్నారు. గాంధీభవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయి కాబట్టి పరువు నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కృష్ణాలో నీటి వాటా కోసం కనీసం మిగతా 3లో..



## ఇడి కేసులో కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు

### 17న హాజరు కావాలని ఆదేశించిన రౌస్ ఎవెన్యూ కోర్టు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7 : ఎక్సైజ్ పాలసీ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. మనీలాండరింగ్ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఐదుసార్లు తమ సమన్లను బేఖాతారు చేశారంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన ఫిర్యాదుపై ఢిల్లీ రౌస్‌ఎవెన్యూ కోర్టు బుధవారం నాడు ఆదేశాలిచ్చింది. ఫిబ్రవరి 17న మిగతా 3లో..



## ప్రజానాడి




## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ధోకా లేదు

- మరింత ముందుకు తీసుకుని వెళతాం
- వచ్చే వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి7 : హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఇబ్బంది లేకుండా ముందుకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అభివృద్ధిలో హైదరాబాద్‌ను మరింత సమున్నతంగా నిలుపుతామని అన్నారు. మూసీ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు ఉంటాయని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీ రివ్యూ మీటింగ్ అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ... జీహెచ్ఎంసీలో అన్ని అంశాలపై సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించామని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. వచ్చే వేసవిలో నీటి ఎద్దడికి ఎలాంటి సమస్య లేదన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు మిగతా 3లో..

## ఇచ్చిన హామీ మేరకు తక్షణమే కులగణన



- అసెంబ్లీలో పూలే విగ్రహ ఏర్పాటుపై ప్రకటన
- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత అల్టిమేటమ్

మిగతా 2లో..

## కాంగ్రెస్, బిజెపి తప్పుడు ప్రచారాలను దీటుగా తిప్పి కొట్టాలి


- కార్యకర్తలకు దిశా నిర్దేశం
- కార్యకర్తల కష్ట సుఖాల్లో తోడుంటానని అధైర్యపడవద్దని భరోసా
- మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

భీమదేవరపల్లి ఫిబ్రవరి07 (ప్రజామంటలు) : మండలంలోని ములకనూరు వెంకట సాయి గార్డెన్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు చేసే తప్పుడు ప్రచారాలను దీటుగా కొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు, వాటి ప్రస్తుత పరిస్థితిని ప్రజలకు వివరించడం, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాల్సిన ప్రాధాన్యతను ప్రజలకు బిఆర్ఎస్ శ్రేణులు వివరించాలని అన్నారు. అలాగే కార్యకర్తల కష్ట సుఖాల్లో తోడు ఉంటానని మిగతా 4లో..



## మేడారంలో జనజాతర సందడి

- కన్నెపల్లిలో గుడిమెలిగే పండగ ప్రారంభం
- గిరి జాతరకు భారీగా తరలిరానున్న భక్తజనం



4లో..

# తెల్ల రేషన్ కార్డుతో పథకాలకు లంకె

- ప్రభుత్వం తీరును తప్పు పట్టిన బిజెపి నేత బండి
- బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిక



కరీంనగర్,ఫిబ్రవరి7 : తెల్ల రేషన్ కార్డు ఉంటేనే పథకాలు ఇస్తామని ఎన్నికల్లో ఎందుకు చెప్పలేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఇప్పుడు మెలికలు పెడుతున్నారని మండిపడ్డారు. బుధవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూలు రాకముందే ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉంటేనే పథకాలు ఇస్తామని ఎన్నికల్లో ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే.. పథకాలు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పథకాల అమలులో కొర్రీలు పెట్టకూడదన్నారు. గత ప్రభుత్వం దుర్మార్గాలు చేసిందని.. ప్రజలను మోసం చేసిందని..కాంగ్రెస్ గత ప్రభుత్వంలా చేయొద్దని బండి సంజయ్ సూచించారు. ఇదే సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌పై బండి సంజయ్ మండిపాడ్డారు. భాష పట్ల నేతలు హద్దుల్లో ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు హద్దు మీరుతున్నారని, సీఎంను చెప్పుతో కొడతా అనడం తప్పని, ఇంతకంటే సిగ్గు చేటు ఉంటుందా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అహంకారం బయటకు వస్తోందని, సీఎం కుర్చీకి గౌరవం ఇవ్వాలని, ముఖ్యమంత్రి నే చెప్పుతో కొడతా అనడం కరెక్ట్ కాదని బండి సంజయ్ అన్నారు. సీఎంను చెప్పుతో కొడతా అనడం తప్పని, ఇంతకంటే సిగ్గు చేటు ఉంటుందా అని ప్రశ్నించారు. ఈనెలలోనే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వస్తోంది. ఈలోపే కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు బండి సంజయ్. షెడ్యూల్ వచ్చేదాకా జాప్యం చేసి తప్పించుకునే యోచనలో కాంగ్రెస్ ఉందంటూ ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు బండి. హామీల అమలుపై దృష్టి మళ్లించాలని కాంగ్రెస్ చూస్తుంటే.. గత ప్రభుత్వ తప్పిదాలు బయటకు రాకుండా ప్రజల దృష్టి మళ్లించాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

# ఆర్టీసీని బలోపేతం చేసేందుకు కృషి

- 800మందికి కారుణ్య నియామకాలు
- మహాలక్ష్మితో ఆక్యుపెన్సీ పెరిగిందన్న పొన్నం



హైదరాబాద్,ఫిబ్రవరి7 : టీఎస్ ఆర్టీసీ ప్రజల సంస్థ అని, అందులో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా వివిధ రకాల ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద 800 మందికిపైగా నియామకాలు ఇవ్వడం జరుగుతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం కొండాపూర్ ఎనిమిదో బెటాలియన్‌లో టీఎస్ ఆర్టీసీ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం, ఆర్టీసీ ఎండీ వీ.సీ. సజ్జనార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇది నిరంతర పక్రియ అని, అందులో భాగంగా ఈరోజు కొంతమంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్టీసీ సంస్థను తిరిగి తెలంగాణ ప్రజలకు నంబర్ 1 రవాణా సంస్థగా ఉంచే ప్రయత్నం జరుగుతోం దన్నారు. గతంలో కరోనా, సమ్మె కారణంగా ఆర్టీసీకి పలు సమస్యలు ఏర్పడ్డాయని, వాటన్నిటిని అధిగమించడానికి ప్రభుత్వ సహకారం తీసుకుంటుందని మంత్రి పొన్నం అన్నారు. నూతనంగా మహాలక్ష్మి కార్యక్రమం ద్వారా ఉచితంగా మహిళలకు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 14 న్నర కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. అక్యూపెన్సీ రేషియో బస్ స్టాండ్‌లు ఖాళీగా ఉన్న పరిస్థితి నుంచి బస్సుల్లో కిక్కిరిసి ప్రయాణం చేస్తున్న సందర్భంలో నూతన బస్సుల కొనుగోలు, నూతన సిబ్బంది నియామకానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేబినెట్ సహకారంతో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మార్గదర్శకంలో ముందుకు వెళుతున్నామని, ప్రజలంతా సహకరించాలని కోరారు. ఆర్టీసీ మనందరిదని దానిని కాపాడుకోవాలన్నారు. ఆర్టీసీని ముందుకు తీసుకుపోవడంలో అందరి సలహాలు కోరుతూ ఆర్టీసీ సంస్థను ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్పులు చేర్పులు చేసే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# అమెరికాలో దారుణ ఘటన

- హైదరాబాద్ విద్యార్థిపై దుండగుల దాడి



చికాగో,ఫిబ్రవరి7 : అమెరికాలో హైదరాబాద్ విద్యార్థిపై దుండగుల దాడికి పాల్పడ్డారు. సయ్యద్ మజాహిర్ ఆలీ అనే హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి చికాగోలోని ఇండియన్ వెస్లీయన్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. విద్యార్థిపై నలుగురు దుండగులు విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారు. తల, ముక్కు, నోటిపై సయ్యద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దుండగుల దాడిలో తీవ్ర గాయాలైన సయ్యద్ మజాహిర్ ఆలీ.. తనని కాపాడాలంటూ ఇండియన్ ఎంబసీ అధికారులకి ఫోన్ చేశాడు. హైదరాబాద్‌లో విద్యార్థి తల్లిదండ్రులు సైతం కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ దృష్టికి కుటుంబం తీసికెళ్లింది. తమ కుమారుడిని కాపాడాలంటూ సయ్యద్ మజాహిర్ ఆలీ కుటుంబ సభ్యులు కేంద్రమంత్రికి లేఖ రాశారు. అమెరికాలో ఇటీవల దుండగులు రెచ్చిపోయి దాడులు చేస్తున్నారు.

# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్
- కాళేశ్వర తదితర ప్రాజెక్టులపై చర్చించనున్న ప్రభుత్వం
- కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై ఎదురుదాడికి బిఆర్ఎస్ సిద్ధం



హైదరాబాద్,ఫిబ్రవరి7 : తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటినుంచి అంటే ఫిబ్రవరి 8వ తేదీ నుంచి ప్రారంభం కాబోతున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు గవర్నర్ తమిళిసై ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. గవర్నర్ ప్రసంగానికి సంబంధించి కేబినెట్ ఆమోదం తెలిపింది. గవర్నర్ ప్రసంగం తర్వాత ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే ఇరిగేషన్ శాఖకు సంబంధించి ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయనుంది. అదే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ విచారణ నివేదిను సభలోఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించనున్నారు. మరోవైపు నీటి ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించే అంశం సైతం ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల నిర్వహరణపై సభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ కమిటీ హాల్ లో ప్రభుత్వ విప్ లతో చర్చరించారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇదిలావుంటే కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై విపక్ష బిఆర్ఎస్ యుద్ధానికి సిద్ధం అవుతోంది. దీంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా సానున్నాయి. గత ప్రభుత్వ అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఫోకస్ పెట్టనుంది. దీంతో కృష్ణా ప్రాజెక్టుల అప్పగింత అంశాన్ఇన ముందుకు తెచ్చి తిప్పికొట్టాలన్నది బిఆర్ఎస్ వ్యూహంగా ఉంది.

# శివబాలకృష్ణ కస్టడీ విచారణ పూర్తి


- ఆస్తులను మదింపు చేస్తున్న అధికారులు



హైదరాబాద్,ఫిబ్రవరి7 : హెచ్ఎండీఏ మాజీ ఎలానింగ్ డైరెక్టర్ శివ బాలకృష్ణ ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారుల సోదాలు ముగిశాయని ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుధీంద్ర వెల్లడించారు. శివబాలకృష్ణకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. సమీప బంధువులు, ఆయన స్నేహితులు, సహ ఉద్యోగుల ఇళ్లలో మొత్తం 17 ప్రదేశాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.ఆయన ఇంట్లో రూ. 84.60 లక్షల నగదు, 2 కిలోల బంగారం, 5.5 కిలోల వెండి, 32 లక్షలు విలువ చేసే వాచ్‌లు, 3 విల్లాలు, 3 ప్లాట్స్, 90 ఏకరాల భూమిని గుర్తించామని తెలిపారు. భూమి ఆయన పేరుతో పాటు బినామీల పేరుపై ఉన్నట్లు గుర్తించామన్నారు. మార్కెట్ వాల్యూ ప్రకారం భూముల విలువ సుమారు రూ. 60 కోట్లు ఉంటుంది. మొత్తం ఆస్తుల మార్కెట్ విలువ రూ. 75 కోట్లు ఉంటుందన్నారు. ఈ సోదాలు ఇంకో నాలుగు చోట్ల కొనసాగుతున్నాయి. శివ బాలకృష్ణపై కేసు నమోదు చేసి, రేపు న్యాయస్థానం ముందు హాజరు పరుస్తామన్నారు. తదుపరి కస్టడీకి తీసుకుంటాం.. కొన్ని విషయాలు ఆయన చెప్పలేదు.. మా విచారణకు సహకరించ లేదు. కస్టడీకి తీసుకుంటే మరిన్ని విషయాలు తెలిసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శివ బాలకృష్ణ అరెస్ట్‌తో హెచ్ఎండీఏలో పని చేస్తున్న మిగతా అధికారుల్లో టెన్షన్ నెలకొంది. హెచ్ఎండీఏ పరిధి ఏడు జిల్లాల్లో విస్తరించి ఉండగా.. గతంలో అనుమతుల ఇచ్చిన ఫైల్స్ అన్నింటిని పరిశీలించే యోచనలో ఏసీబీ ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో హైరేజ్ అపార్ట్‌మెంట్స్‌కు అనుమతుల్లో వారు భారీగా లంచాలు పొందినట్లుగా ఏసీబీ అధికారులు అనుమాని స్తున్నారు. ఎన్నికల కోడ్ రెండు రోజుల ముందు భారీ ఎత్తున లాండ్ కన్వర్షేషన్ జరిగిందని తెలుస్తోంది. ఉప్పల్‌లో శివ బాలకృష్ణ సోదరి ఇంట్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. శివ బాలకృష్ణ సోదరి, ఇద్దరు కొడుకులు హెచ్ఎండీఏలో శివ బాలక్రిష్ణ దగ్గరే పని చేశారు. శివ బాలకృష్ణ సోదరి కొడుకులు ఇద్దరు శివ బాలకృష్ణ బినామీలుగా ఉన్నట్లుగా గుర్తించారు. హైరైస్ బిల్డింగ్ జోన్ పరిధిలోకి భూముల మార్పు జరిగిందని భావిస్తున్నారు. ఉస్మాన్ సాగర్ పరిధిలో సైతం భారీగా భూ మార్పిడి జరిగిందని సమాచారం.. ఆ రెండు రోజుల్లో రూ. 200 కోట్ల భూములు చేతులు మారినట్టు ఏసీబీ గుర్తించింది.

# బిజెపికి బాబూమోహన్ గుడ్‌బై

### వరంగల్ టిక్కెట్ నిరాకరించడంపై ఆగ్రహం



హైదరాబాద్,ఫిబ్రవరి7 : తెలంగాణలో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. మాజీ మంత్రి, ప్రముఖ సినీ నటుడు బాబూ మోహన్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. బుధ వారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ చేసినా ఎత్తడం లేదన్నారు. బీజేపీ కోసం తాను చాలా కష్టపడి పనిచేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా ఎన్నికల్లో తిరిగి ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీ నేతలు కొందరు తనను అవమానించారని ఆరోపించారు. ఎప్పటికైనా వరంగల్ ప్రజలకు ఎంపీగా సేవలందించాలని తాను నిర్ణయించుకున్నానని తెలిపారు. జీవితంలో కచ్చితంగా ఒక్కసారైనా అక్కడి నుంచి ఎంపీగా పోటీ చేసి గెలుస్తానని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. అందుకు టిక్కెట్ అడిగితే నిరాకరించారని అన్నారు. మీడియా సమావేశం సందర్భంగా వేరే పార్టీలో చేరతారా..? అని ప్రశ్నించగా.. దానిపై ఇంకా ఆలోచించలేదని బాబూ మోహన్ సమాధానం ఇచ్చారు. బాబూమోహన్ వరంగల్ ఎంపీ టికెట్‌ను ఆశించారు. అయితే, అందుకు కమలం పార్టీ నిరాకరించిందని సమాచారం. దీంతో తీవ్ర అసంతృప్తితోనే ఆయన కమలం పార్టీకి గుడ్ బై చెప్పినట్లు తెలుస్తోంది. తాను పార్టీ నుంచి వెళ్లిపోతే తన విలువేంటో తెలుస్తుందని అన్నారు.

# షర్మిల రాకతో మీరు షేక్

### అందుకే మాపై నిందలు

### విజయసాయి తీరుపై మండిపడ్డ అద్దంకి

హైదరాబాద్,ఫిబ్రవరి7 : తెలంగాణ ప్రభుత్వం కూలిపోతుందని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మరోమారు తీవ్రంగా మండిపడ్డారు. మీకున్న రాజకీయ తెలివి ఎంతో అర్థమవుతోంది. చార్టెడ్ అకౌంటెంట్ టు పొలిటికల్ లీడర్.. జగన్ కు సలహాదారుగా ఉన్నట్లు ఉండి.. పొలిటికల్ లీడర్ గా మారిన లెక్క ప్రభుత్వాలు మారవు మిత్రమా. వైఎస్ షర్మిల ఏపీకి వచ్చి కాంగ్రెస్ ను బలోపేతం చేయడం అనేది మీకు నచ్చకపోవచ్చు. అందుకని కాంగ్రెస్ మీద అక్కసు వెళ్లబోసుకుంటున్నారేమో? రేపు రాజకీయంగా మీకు ఏ విధంగా సమాధానం చెప్పాలో అదే విధంగా కాంగ్రెస్ చెబుతుంది. కేసీఆర్ తో అంటకాగుతున్న మీరు.. మీ అక్కసు వెళ్లగక్కడం అనేది దేనికి సంకేతమో ఆలోచించుకోవాలని సలహా ఇచ్చారు. ÷రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీని, తెలంగాణ ప్రభుత్వాన్ని ఉద్దేశించి విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలను అద్దంకి దయాకర్ తీవ్రంగా ఖండించారు. విజయసాయిరెడ్డి విమర్శలకు ఆయన ఘాటుగా బదులిచ్చారు. తెలంగాణ ప్రభుత్వంపై మీకు ఇంత అక్కసు ఎందుకు? అంటూ ఎదురుదాడికి దిగారు. రాజకీయ అజ్ఞాని అంటూ విజయసాయిరెడ్డిపై మాటల దాడి చేశారు. తెలంగాణ ప్రభుత్వం మీద కామెంట్ చేయడం ప్రతొక్కరికి పరిపాటిగా మారింది. మొన్న ఒకరు, నిన్న ఒకరు, నేడు ఒకరు అన్నట్లుగా కామెంట్ చేస్తున్నారు. పార్లమెంట్ సాక్షిగా వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడిన మాటలు చూస్తే ఒక రాజకీయ అజ్ఞానిలా కనిపించారు. ఆయన పెద్దల సభకు ఏ విధంగా ప్రాతినిధ్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఇంత అక్కసు తెలంగాణ ప్రభుత్వం మీద ఎందుకు? మోదీ ప్రాపకం పొందాలి అనుకుంటే, మోదీ దగ్గర మార్కులు ఎక్కువ వేసుకోవాలి అనుకుంటే, ఏర్పడ్డ ప్రభుత్వాలను కూలగొడతామని చెప్పి నిండు సభలో మాట్లాడటమా అని ప్రశ్నించారు.

# ఇచ్చిన హామీ మేరకు తక్షణమే కులగణన

- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత అల్టిమేటమ్



వికారాబాద్,ఫిబ్రవరి7 : ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కులగణన చేపట్టే పక్రియను మొదలు పెట్టాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇప్పుడు పక్రియ మొదలుపెడితేనే ఆరు నెలల్లో కులగణనను పూర్తి చేయగలరని అన్నారు. కులగణను పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను 42 శాతానికి పెంచితే స్థానిక సంస్థల్లో దాదాపు 24 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అవుతారని కాంగ్రెస్ పార్టీయే చెప్పిందని గుర్తు చేశారు. బీసీ హక్కుల సాధన కోసం బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బ్రిటిషర్స్ హయాంలో 1931లో చివరి సారి కులగణన జరిగిందని, అప్పుడు 4300 పైగా బీసీ కులాలు ఉన్నాయని తేలిందన్నారు. కానీ ఇప్పటి ప్రభుత్వాలు మాత్రం దేశంలో కేవలం దాదాపు 2400 బీసీ కులాలు ఉన్నాయని అంటున్నాయని, బీసీ కులాల సంఖ్యపైనే స్పష్టత లేక అయోమయ పరిస్థితుల నేపథ్యంలో కులగణన చాలా అవసరమని నొక్కి చెప్పారు. అలాగే, బీసీల సంక్షేమ కోసం ప్రతి ఏటా రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ. లక్ష కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని, కాబట్టి ఈ 2024-25 బ్జడెట్ లో ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు కేటాయించాలని అన్నారు. లేదంటే బీసీలు ఈ ఏడాది రూ. 20 వేల కోట్లు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. అసెంబ్లీ ఆవరణలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని తాము డిమాండ్ చేసి సాధించినప్పుడు దళిత సంఘాలు సంతోషించాయని, ఇప్పుడు కూడా పూలే విగ్రహ ప్రతిష్టాపన సాధన కోసం అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటుపై ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని అల్టిమేటం జారీ చేశారు. పూలే విగ్రహ సాధన కోసం ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ లో మహాధర్నా నిర్వహించబోతున్నామని, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర వంటి నుంచి రాజకీయాలకు అతీతంగా ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.2018 నుంచి ఇప్పటి వరకు 4365 మంది సివిల్స్ కు ఎంపికైతే అందులో కేవలం 1195 మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉన్నాయని లేవనెత్తారు. ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉన్నా కూడా కేవలం 15.5 శాతం మందిని మాత్రమే ఎంపిక చేశారని చెప్పారు. ఎస్సీలు 5 శాతం, ఎస్టీలు కేవలం 3 శాతం మాత్రమే ఎంపికయ్యారని వివరించారు. వెనుకబడిన వర్గాలు కోల్పోతున్న రిజర్వేషన్లపై ఎవరూ మాట్లాడడం లేదని, కాబట్టి బీసీ మేధావులు ఈ అంశంపై గళమెత్తాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూ. 26 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బ్జడెట్ లో బీసీలకు కేవలం రూ. 5 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు. భారత జాగృతిగా రూపాంతరం చెందిన తెలంగాణ జాగృతి అనేక సామాజిక అంశాలపై పోరాటాలు చేసిందని చెప్పారు. రౌండ్ టేబుల్ సమావేశంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచందర్ రావు, నాయకులు బొల్ల శివశంకర్, ఏల్చల దత్తాత్రయ, తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విజయసాయి ఓ రాజకీయ అజ్ఞాని

### మండిపడ్డ కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్

హైదరాబాద్,ఫిబ్రవరి7 : వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి.. పెద్ద రాజకీయ అజ్ఞాని అంటూ తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ ఫైర్ అయ్యారు. ఎంపీ విజయసాయి రెడ్డి రాజ్యసభలో మాట్లాడుతూ రాబోయే మూడు నెలల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అబద్దాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. ఆ పార్టీ ఎక్కువ రోజులు అధికారంలో ఉండదని అన్నారు. విజయసాయిరెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. తాజాగా అద్దంకి దయాకర్ స్పందిస్తూ.. తెలంగాణ ప్రభుత్వంపై ఇంత అక్కసు ఎందుకు విజయసాయిరెడ్డీ.. దివాలాకోరువా?.. మోదీ బానిసవా? అంటూ మండిపడ్డారు. జగన్ ప్రభుత్వంపై మేం కూడా కామెంట్ చేయగలమని, షర్మిల వల్ల ఏపీలో కాంగ్రెస్ బలం పెరుగుతుందనే ఇంత అక్కసు వెళ్లగక్కుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రం విడిపోకపోతే జగన్ ముఖ్యమంత్రి అయ్యేవాడా?.. బానిసత్వంతో మోదీని జొకడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే ఏపీకి సమస్యలు రాకుండా రేవంత్ చూసుకుంటారని దయాకర్ అన్నారు

# నేటినుంచి అసెంబ్లీ బడ్జె సమావేశాలు

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- సమావేశాల నిర్వహణపై స్పీకర్ సమీక్ష
- మంత్రులు అందుబాటులో ఉండాలని సూచన



హైదారబాద్,ఫిబ్రవరి7 : గురువారం నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. సమావేశాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై శాసన సభ మీటింగ్ హాల్లో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు త్వరితగతిన అందించాలని సూచించారు. సమావేశాల సమయంలో సంబంధిత అధికారులు తప్పకుండా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మండలి షిఫ్టింగ్ త్వరగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకునేలా శాసనసభ వ్యవహారాల మంత్రి తోడ్పాటు అందించాలని గుత్తా కోరారు. భద్రత, రక్షణ వ్యవహారాల విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశాల సమయంలో ధర్నాలు, ర్యాలీల అనుమతి విషయంలో ఆచితూచి చర్యలు చేపట్టాలని సూచించారు.ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమావేశాలు నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పట్లు ఆయా విభాగాల అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని అధికారులను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యుల ప్రశ్నలకు సాధ్యమైనంత త్వరగా సమాధానాలు ఇవ్వాలని సూచించారు. డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ.. సమావేశాలు జరుగుతున్న సమయంలో మంత్రులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అసెంబ్లీ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మండలి, శాసన సభకు ఎన్నికైన నూతన సభ్యులకి ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించాలన్నారు. శాసనసభ సమావేశాల సమయంలో అన్ని విభాగాలను కోఆర్డినేట్ చేసేందుకు, త్వరితగతిన సమాధానాలు సభ్యులకు అందించేందుకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఈ సమావేశాల్లో మంత్రులకు సబ్జెబెక్టుల వారీగా బాధ్యతలు ఇస్తున్నామని, సభ్యుల ప్రశ్నలకు వీలైనంత త్వరగా సమాధానాలు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కు సూచించారు. ప్రోటోకాల్ విషయంలో తప్పిదాలు జరగవద్దని, గతంలో ప్రోటోకాల్ విషయంలో తాను కూడా బాధితుడిని అని మంత్రి శ్రీధర్ బాబు గుర్తు చేసుకున్నారు. మండలిని అసెంబ్లీ ప్రాంగణంలో కు త్వరితగతిన షిఫ్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే వెంటనే పరిష్కారం చెయ్యాలని చీఫ్ సెక్రటరీ, అసెంబ్లీ సెక్రటరీని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. కొత్త సభ్యుల కోసం సమావేశాల తర్వాత రెండు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, భద్రతపై సమక్షలో.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, అసెంబ్లీ కార్యదర్శి నరసింహచార్యులు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఫైనాన్స్ డిపా÷-టం÷-మెంట్ రామకృష్ణ రావు, డీజీపీ రవి గుప్త, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి, ముగ్గురు పోలీస్ కమిషనర్లు, ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చెరువుగట్టు జాతరకు ఏర్పాట్లు

### పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించిన మంత్రి

హైదారబాద్,ఫిబ్రవరి7 : ఈ నెల 14 న చెరువుగట్టు జాతర ప్రారంభం అవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి వెల్లడించారు. సచివాలయంలో తన ఛాంబర్ లో చెరువుగట్టు బ్రహ్మోత్సవాల నిర్వాహణపై బుధవారం అధికారులతో మంత్రి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించి బ్రహ్మోత్సవాల పోస్టర్, సమాచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండో శ్రీశైలంగా పేరొందిన పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం, చెరువుగట్టు బ్రహ్మోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తామన్నారు. 16న అర్ధరాత్రి కళ్యాణోత్సవం ప్రారంభమై 17న ముగుస్తుందన్నారు. స్వామివారికి అధికారికంగా తలంబ్రాలు సమర్పిస్తామన్నారు. భక్తుల కోసం మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారుల కుపలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, దేవాదాయ శాఖకమిషనర్అనిల్ కుమార్, ప్రధాన అర్చకుడు రామలింగేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల షబ్-ఎ-మెరాజ్ పండుగ

### నేడు సెలవు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,ఫిబ్రవరి7 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 8న గురువారం సాధారణ సెలవు దినంగా ప్రకటించింది. ముస్లింల షబ్-ఎ-మెరాజ్ పండుగ సందర్భంగా తెలంగాణ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్‌లో ఫిబ్రవరి 8వ తేదీన షబ్-ఎ-మెరాజ్‌కు సెలవు దినంగా ప్రకటించింది. ఇంతకుముందు, ఆప్షన్ హాలిడే గా ఉన్న దీనిని ఇప్పుడు సాధారణ సెలవుగా మార్చింది. షబ్-ఎ-మెరాజ్ ను ముస్లింలు పవిత్రమైన రోజు గా భావిస్తారు. ఆ రోజున ఈ పర్వానా మసీదులను దీపాలతో అలంకరిస్తారు. రాత్రంతా జాగారం చేసి ప్రార్థనలు చేస్తారు. దీంతో, రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవు దినంగా ప్రకటిస్తూ జీవో కూడా విడుదల చేసింది. ప్రకటన విడుదల కావడంతో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు సెలవు దినం కానుంది. అలాగే ఏపీలో ఫిబ్రవరి 8న స్కూళ్లు, కాలేజీలకు, ఆఫీసులకు సెలవు ఇచ్చే అవకాశం ఉంది. దీనిపై ఏపీ ప్రభుత్వం ఇంకా అధికారికంగా ప్రకటన చేయలేదు. తెలంగాణలో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయింతి సందర్భంగా హాలీడే ఉండనుంది. ఏప్రిల్ 9 ఉగాది సెలవు.. ఏప్రిల్ 11,12న రంజాన్ సెలవు ఇచ్చారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా సెలవు ఉంటుంది. ఏప్రిల్ 17 శ్రీరామనవమికి కూడా సెలవు ప్రకటించారు.జూన్ 17 బక్రీద్, జులై 17న మెహర్రం, జులై 29న బోనాల సందర్భంగా సెలవులు ఇచ్చారు. ఆగస్ట్ 15 స్వాతంత్య్ర దినోత్సవం, ఆగస్ట్ 26 శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సెలవులు ఇచ్చారు. సెప్టెంబర్ 7న వినాయక చవితి హాలీడే ఉంది. సెప్టెంబర్ 16 ఇద్ నబీకి సెలవు, అక్టోబర్ 2న మహత్మ గాంధీ జయంతి సందర్భంగా సెలవు ఉంటుంది. అక్టోబర్ 12, 13 తేదీల్లో దసరా సెలవులు ఇచ్చారు. అక్టోబర్ 31 దీపావళి సెలవు ఉంది. నవంబర్ 15 గురునానక్ జయంతి సందర్భంగా సెలవు ఉంది. డిసెంబర్ 25 క్రిస్మస్ సెలవు ఉంది.

# మెట్రోలో ప్రయాణించిన రాష్ట్రపతి ముర్ము

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా మెట్రో పనితీరు, ఇతర వివరాలను డీఎంఆర్‌సీ ఎండీ వికాస్ కుమార్ రాష్ట్రపతికి వివరించారు. అనంతరం కొంతదూరం మెట్రో రైలులో ప్రయాణించారు. అమృత్ ఉద్యాన్‌గా పేరు మార్చిన మొఘల్ గార్డెన్స్‌తో పాటు రాష్ట్రపతి భవన్‌లోని ఇతర ఉద్యానవనాలను ప్రజలు సందర్శించేందుకు వీలుగా 'అమృత్ ఉద్యాన్-2024 ను ఇటీవల ప్రారంభించారు. మార్చి 31 వరకు ఇది ప్రజలకు అందుబాటులో ఉండనుంది. దీని సందర్శనకు వెళ్లే పర్యటకుల కోసం దిల్లీ మెట్రో ఉచిత సేవలు ప్రారంభించింది. సెంట్రల్ సెక్రటేరియట్ నాలుగో గేటు నుంచి ప్రయాణికులు ఉచితంగా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లొచ్చని తెలిపింది.

# ఎన్నికల ముందు కెసిఆర్ కొత్త డ్రామాలు

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రాన్ని అడగలేదు హక్కుల కోసం డిమాండ్ చేయలేదని చెప్పారు. 69 శాతం పరివాహక ప్రాంతం ఉన్నా నీటి వాటా సాదించలేదని కేటాహించిన నీటిని కూడా వాడుకోలేదని విమర్శించారు. కేసీఆర్.. ఇరిగేషన్ మంత్రి ఐదేళ్లు చేశారని, మామా.. అల్లుళ్లు ఇద్దరు ఇరిగేషన్ మంత్రి గా చేశారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పరువు నిలబెట్టుకోవడం కోసం ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. పునర్విభజన బిల్లు రాసింది నేనే అని కేసీఆర్ చెప్పాడని, బచావత్ ట్రిబ్యునల్ కి అనుగుణంగా కేటాయింపులు అని రాశారని ఆయన వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టులో ఉన్న కేసులు ఎందుకు వెనక్కి తీసుకున్నారని, ఎస్ఎల్‌బీసీ పాలమూరు ప్రాజెక్టుల పేర్లు కూడా గెజిట్ లో లేవని, మా హక్కులు మాకు కావాలి అని ఎందుకు డిమాండ్ చేయలేదన్నారు. నిలదీయాల్సిన సమయంలో నిలదీయకుండా.. ఇప్పుడు సభ పెడతా అంటున్నారు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకున్నది కేసీఆర్ అని ఆయన విమర్శించారు. పైగా ఇప్పుడు మట్లాడుతున్నారని మంత్రి జూపల్లి ÷ర్ అయ్యారు. ప్రజలు శిక్ష వేసినా..బుద్ధిరాలేదని జూపల్లి వ్యాఖ్యానించారు. నాటకాలు ఆడటంలో కేసీఆర్ దిట్టా అని, పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయి కాబట్టి.. నీటి కేటాయింపుల డ్రామా లు వేస్తున్నాడు కేసీఆర్ అని ఆయన అన్నారు. కేసీఆర్ తన పదేళ్ల పాలన సమయంలో పాలమూరు- రంగారెడ్డికి అనుమతులు ఎందుకు తెచ్చుకోలేదని నిలదీశారు. కానీ కాళేశ్వరానికి ఆదరాబాదరాగా అనుమతులు తెచ్చుకున్నారని ఆరోపించారు. కమీషన్ల కోసమే కాళేశ్వరానికి మాత్రం అనుమతులు తెచ్చారన్నారు. పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టే కేసీఆర్ జలవివాదాన్ని ముందుకు తెచ్చారన్నారు. అప్పుడు ఉద్యమం చేయలేదని పైగా సుప్రీంకోర్టులో ఉన్న ఒక్క కేసును ఉపసంహరించుకున్నారని అన్నారు. హామీ ఇవ్వకుండానే విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. రాయలసీమ ప్రాజెక్ట్ కట్టడానికి సహకారించారని అన్నారు. ఏపీకి కుట్రలో భాగంగానే ఇవన్నీ జరిగాయని మంత్రి ఆరోపించారు. కృష్ణా ప్రాజెక్టులు అప్పగించే ప్రసక్తే లేదని మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు.

# హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఢోకా లేదు

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ పాలన ఉన్నప్పుడు ఎప్పుడైనా రైతుబంధు ఆగిందా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కాకముందే రూ.15వేలు ఇస్తామన్నారని తెలిపారు. కానీ ఉన్న రూ.10 వేలు పోయింది.. వేస్తామన్న రూ.15వేలకు కూడా దిక్కులేదని అన్నారు.నిరుద్యోగ భృతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అబద్దాలు చెబుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో భట్టిని నిలదీస్తే సమాధానం లేదని అన్నారు. గ్రామాల్లో ఎడాపెడా కరెంటు కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. రెండు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు మోసాలు చేసిందని మండిపడ్డారు. హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి ఎగవేత, దాతవేట వైఖరిని ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ వస్తే హామీలకు ఎగనామం పెట్టాలని చూస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల కోడ్ రాకముందే హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. లేదంటే కాంగ్రెస్‌కు రైతులు బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.మహాలక్ష్మి పథకం ఏమైందని హరీశ్‌రావు నిలదీశారు. మహాలక్ష్మి ఇవ్వకుండా ఆడబిడ్డలను ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందో.. లేదో.. కరెంట్ కోతలు మొదలయ్యాయి. రాష్ట్రంలో ఎడాపెడా కరెంట్ కోతలు విధిస్తూనే ఉన్నారు. దీంతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మీటింగ్‌లోనూ ఇదే సమస్య ఎదురైంది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బుధవారం నిర్వహించిన సమావేశంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న కరెంట్ పరిస్థితి గురించి వివరించారు. సరిగ్గా కరెంట్ పరిస్థితిని వివరిస్తుండగానే విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో మార్పు వచ్చిందంటూ హరీశ్‌రావు సెటైర్ వేశారు. ఈ మాట వినగానే సభ అంతా నవ్వులతో నిండిపోయింది. కాగా, జనరేటర్ ఆన్ చేయడంతో హరీశ్‌రావు మళ్లీ తన ప్రసంగం కొనసాగించారు.

# ఇడి కేసులో కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు

హాజరుకావాలంటూ కేజీవ్రాల్‌కు సమన్లు జారీ చేసింది. ఢిల్లీ కోర్టు ఆదేశాలపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందించింది. కోర్టు ఆదేశాలను అధ్యయనం చేస్తున్నామని, చట్ట ప్రకారం చర్చలు తీసుకుంటామని తెలిపింది. చట్టవిరుద్ధంగా ఈడీ ఇచ్చిన ఆదేశాలను కోర్టుకు వివరిస్తామని తెలిపింది. కాగా, అరవింద్ కేజీవ్రాల్ ఇంతవరకూ ఐదుసార్లు ఈడీ సమన్లు ఇచ్చినా గైర్హాజరయ్యారు. 2023 నవంబర్ 2, 2023 డిసెంబర్ 22, 2024 జనవరి 3, జనవరి 18, ఫిబ్రవరి 2 తేదీల్లో ఈడీ ఈ సమన్లు ఇచ్చింది. కేజీవ్రాల్ గైర్హాజరుపై రౌస్ ఎవెన్యూ కోర్టుకు ఈడీ ఫిర్యాదు చేయడంతో అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ దివ్య మల్హోత్రా ఆ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని కేజీవ్రాల్‌కు తాజా సమన్లు పంపారు. రౌస్ అవెన్యూ కోర్టు తాజా ఆదేశాల నేపథ్యంలో కేజీవ్రాల్ ముందు రెండు ఆప్షన్లు ఉన్నట్టు చెబుతున్నారు. కోర్టు ఆదేశాలను సవాల్ చేయడం కానీ, వ్యక్తిగత హాజరు నుంచి కోర్టును మినహాయింపు కోరడం కానీ చేయాల్సి ఉంటుందని అంటున్నారు.

# డ్రోన్ పైలట్లకు అత్యాధునిక శిక్షణ



హైదరాబాద్,ఫిబ్రవరి7 : ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్.ఎన్.రెడ్డి, ఎన్.ఆర్.ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజుతో పాటు ఎన్.ఆర్.ఎస్.సీ డిప్యూటీ డైరెక్టర్ మురళీ కృష్ణతో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా డ్రోన్ పైలెటింగ్, డ్రోన్ డేటా మేనేజ్ మెంట్, డేటా అనాలసిస్ పై ట్రైనింగ్ నిర్వహిస్తారు. ఎన్.ఆర్.ఎస్సీ శాస్త్రవేత్తలకు, అకాడమీలో శిక్షణ పొందుతున్న డ్రోన్ పైలెట్లకు డేటా అనాలసిస్, డేటా ప్రాసెసింగ్, మ్యాపింగ్ పై 15 రోజుల శిక్షణ కోర్సులు నిర్వహిస్తారు. అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిపోయిందని, పొలాల్లో ఎరువులు, పురుగు మందులను చల్లేందుకు రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నారని, కొన్ని చోట్ల స్వయం సహాయక సంఘాలు డ్రోన్లను ఉపాధి మార్గంగా ఎంచుకున్నారని అధికారులు వివరించారు. ఉన్నత స్థాయి నుంచి తహసీల్దార్ల స్థాయి వరకు ప్రభుత్వ అధికారులకు కూడా డ్రోన్లపై అవగాహన కల్పించేందుకు శిక్షణను ఇవ్వాలని సీఎం సూచించారు. దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ఈ శిక్షణ కోర్సు నిర్వహిస్తోందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. అవసరమైన సహాయ సహకారాలు అందించినందుకు సీఎంను అభినందించారు. శాటిలైట్, రిమోట్ సెన్సింగ్, అంతరిక్ష వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్.ఆర్.ఎస్సీ డ్రోన్ టెక్నాలజీని మరింత సాంకేతికంగా వినియోగించుకునేందుకు ఈ శిక్షణలో భాగస్వామ్యం పంచుకుంటుందని అన్నారు. దేశంలో 12 సార్లు బెస్ట్ ఏవియేషన్ అవార్డును అందుకున్న తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సేవలను ఆయన ప్రశంసించారు. ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ లోనే డ్రోన్ పైలెట్లకు శిక్షణనిస్తున్నామని, అక్కడున్న రద్దీ దృష్ట్యా హైదరాబాద్ పరిసరాల్లో ప్రత్యేకంగా డ్రోన్ పైలెట్ల శిక్షణకు స్థలం కేటాయించాలని ఏవియేషన్ అకాడమీ అధికారులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ముఖ్యమంత్రి డ్రోన్ పోర్టు ఏర్పాటుకు ఎంత స్థలం అవసరం.. ఏమేం నిర్మాణాలు చేపడుతారని ఆరా తీశారు. పైలెట్ల శిక్షణతో పాటు డ్రోన్ల తయారీ కంపెనీలు తమ ట్రయల్స్ నిర్వహించుకునేందుకు డ్రోన్ పోర్టు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. డ్రోన్ పోర్టుకు అవసరమైన 20 ఎకరాల స్థలాన్ని ఫార్మా సిటీ వైపున ఉన్న స్థలాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. ఏవియేషన్ నిబంధనల ప్రకారం అభ్యంతరం లేని జోన్లో ఈ స్థలం కేటాయించాలని సూచించారు. హైదరాబాద్ పరిసరాల్లో డ్రోన్ పోర్ట్ ఏర్పాటు చేసేందుకుయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఇదిలావుంటే వరంగల్ ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. పాడైన పాత రన్-వేలను కొత్తగా నిర్మించటంతో పాటు అక్కడి నుంచి కమర్షియల్ ఆపరేషన్స్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని సూచించారు. అడ్డంకులేమైనా ఉంటే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం, భద్రాచలం పరిసర ప్రాంతంలోనూ ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అనువుగా ఉంటుందని, అక్కడున్నఅవకాశాలను పరిశీలించి ఎయిర్ పోర్టు అథారిటీతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు

# ఆర్టీసీని బలోపేతం చేసేందుకు కృషి

### 800మందికి కారుణ్య నియామకాలు

### మహాలక్ష్మితో ఆక్యుపెన్సీ పెరిగిందన్న పొన్నం




హైదరాబాద్,ఫిబ్రవరి7 : టీఎస్ ఆర్టీసీ ప్రజల సంస్థ అని, అందులో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా వివిధ రకాల ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద 800 మందికిపైగా నియామకాలు ఇవ్వడం జరుగుతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం కొండాపూర్ ఎనిమిదో బెటాలియన్‌లో టీఎస్ ఆర్టీసీ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం, ఆర్టీసీ ఎండీ వీ.సీ. సజ్జనార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇది నిరంతర ప్రక్రియ అని, అందులో భాగంగా ఈరోజు కొంతమంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్టీసీ సంస్థను తిరిగి తెలంగాణ ప్రజలకు నంబర్ 1 రవాణా సంస్థగా ఉంచే ప్రయత్నం జరుగుతోందన్నారు. గతంలో కరోనా, సమ్మె కారణంగా ఆర్టీసీకి పలు సమస్యలు ఏర్పడ్డాయని, వాటన్నిటిని అధిగమించడానికి ప్రభుత్వ సహకారం తీసుకుంటుందని మంత్రి పొన్నం అన్నారు. నూతనంగా మహాలక్ష్మి కార్యక్రమం ద్వారా ఉచితంగా మహిళలకు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 14 న్నర కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. అక్యూపెన్సీ రేషియో బస్ స్టాండ్‌లు ఖాళీగా ఉన్న పరిస్థితి నుంచి బస్సుల్లో కిక్కిరిసి ప్రయాణం చేస్తున్న సందర్భంలో నూతన బస్సుల కొనుగోలు, నూతన సిబ్బంది నియామకానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేబినెట్ సహకారంతో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మార్గ దర్శకంలో ముందుకు వెళుతున్నామని, ప్రజలంతా సహకరించాలని కోరారు. ఆర్టీసీ మనందరిదని దానిని కాపాడుకోవాలన్నారు. ఆర్టీసీని ముందుకు తీసుకుపోవడంలో అందరి సలహాలు కోరుతూ ఆర్టీసీ సంస్థను ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్పులు చేర్పులు చేసే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఢోకా లేదు

చేశామని చెప్పారు. జీహెచ్ఎంసీలో రెవెన్యూ పెంచుకోవడానికి ప్రత్యేక పాలసీతో ముందుకు వెళ్ళబోతున్నామన్నారు.అర్బన్ అభివృద్ధి కోసం కేంద్రం సహకారం తీసుకునే ఆలోచనలో తమ ప్రభుత్వం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో తమకు ఎలాంటి విబేధాలు లేవని... అభివృద్ధిలో కేంద్రాన్ని కలుపుకొని వెళ్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిపై రోజూవారీగా సమీక్షలు ఉంటాయని... సమస్యలపై రిపోర్ట్ తయారీ ఉంటుందని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో అధికారులు అలెర్ట్‌గా ఉండాలని సూచన చేశామన్నారు. అప్పులు – ఆస్తులు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం తరహాలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు నిధుల కేటాయింపు ఉంటుందన్నారు. జీహెచఎంసీ సమస్యలపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని ఆదేశించామన్నారు. డబుల్ బెడ్ రూమ్‌లపై త్వరలోనే ప్రభుత్వం పాలసీ ప్రకటన చేస్తుందన్నారు. జీహెచ్ఎంసీ త్రాగునీటి అంశంలో రాజకీయ అపోహలు మాత్రమే అని ఎలాంటి సమస్యలు లేవన్నారు. వచ్చే వేసవిలో సిటీలో త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాదన్నారు. అధికారుల సమన్వయం కోసం ప్రత్యేకంగా ఓఎస్‌డీని యమిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కోటికి పైగా జనాభాతో ఉన్న గ్రేటర్ హైదరాబాద్‌లో రానున్న ఎండాకాలం మంచినీటి ఎద్దడి తప్పదని పలువార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గత వానాకాలం వర్షాలు సరిగా కురవకపోవడంతో కృష్ణా, గోదావరి బేసిన్ ప్రాజెక్టులు అడుగంటుతున్నాయి. దీంతో నిజంగానే మంచినీటి కష్టాలు తప్పవేమోనని జనం ఆందోళన చెందుతున్నారు. దీనిపై హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ వివరణ ఇచ్చారు. ప్రస్తుతం కృష్ణ, గోదావరి, సింగూరు, మంజీరా ప్రాజెక్టుల నుంచి రోజూ దాదాపు 2000 మిలియన్ లీటర్ల నీరు నగరంలోకి సప్లై అవుతోంది. దీన్ని జలమండలి రిజర్వాయర్ల ద్వారా నగరవాసులకు పంపిణీ చేస్తోంది.


# తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రత



### అధికంగా ఉంటున్న పగటి ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,ఫిబ్రవరి7 : తెలంగాణలో ఎండల తీవ్రత క్రమంగా పెరుగు తోంది. గ్రేటర్‌లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాధారణం కంటే4డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. మంగళవారం నగరంలో 35.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల వరకు ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటోంది. వేడిగాలులు వీస్తున్నాయి. రాత్రి పూట 22 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో చలి తీవ్రత తగ్గింది. గ్నేయ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని కారణంగా తెలంగాణ రాష్ట్రంలో రెండురోజులు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘాలు పట్టి ఉంటుంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 35 డిగ్రీలు, 22 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో ఆగ్నేయ దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 34 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 21.6 డిగ్రీలుగా నమోదైంది. 75 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో ఆగ్నేయ, నైరుతి దిశల్లో గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రలో వాతావరణం పొడిగానే ఉంటుందని అమరావతి వాతావరణ అధికారులు తెలిపారు. తేలికపాటి నుంచి ఓ మోస్తరు పొగమంచు ఉంటుందని చెప్పారు. ఉత్తర కోస్తాంధ్రలో కూడా వాతావరణ పొడిగా ఉండనుంది. రాయలసీమలో కూడా వాతావరణం పొడిగానే ఉంటుందని వాతావరణ అధికారులు వెల్లడించారు. పొగమంచు ఒకటి లేదా రెండు చోట్ల ఉండే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణ కోస్తాలో కూడా పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు.

# దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ కుయుక్తులు



ఆలోచనలు. ఉత్తరం, దక్షిణం పేరుతో దేశాన్ని విడదీయాలని చూస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో జరిగే చివరి సమావేశాలు కావడంతో దేశాభివృద్ధి సహా, పొలిటికల్ అంశాలను సైతం టచ్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ తీరును తూర్పారబట్టడంతో పాటు దక్షిణాది రాష్ట్రాలపైనా మాట్లాడారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. తమకు అన్ని రాష్ట్రాలు సమానమే అని పేర్కొన్నారు. కరోనా ముందు ప్రపంచం ఓడినప్పటికీ భారత్ గెలిచిందన్నారు. ఇందులో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. ఈ కారణంగానే జీ20 భేటీలను దేశంలోని అనేక ప్రాంతాల్లో నిర్వహించామన్నారు. దేశం అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రాష్ట్రాలకు కావాల్సినన్ని నిధులు ఇస్తామని, ఫెడరలిజానికి తమ మద్దతు ఉంటుందన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇలాగే పనిచేశానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. నిధులు రావడం లేదని ఢిల్లీలో ఒక రాష్ట్రం ధర్నాకు దిగడం తనకు బాధకలిగించిందని ప్రధాని మోదీ అన్నారు. తమకు రాష్ట్రాలపై వివక్ష లేదన్నారు. దక్షిణ భారతం కావాలని ధర్నా చేస్తారా అని ప్రశ్నించారు. 'బొగ్గు తమ రాష్ట్రంలో ఉంది.. మేమే వాడుకుంటామంటే ఎలా నదులు మా రాష్ట్రంలో ఉన్నాయి మేమే వాడుకుంటామంటే కుదురుతుందా? మా రాష్ట్రం.. మా ట్యాక్స్ అంటారు.. ఇదక్కడి వితండవాదం. దేశం అంటే దేహం లాంటిది.. అన్ని ప్రాంతాలను సమానంగా చేస్తాం. రాష్ట్రాల హక్కులను అన్నిస్థాయిలో కాపాడుతాం' అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మన దేశ భూభాగాల్లో చాలా వరకు కాంగ్రెస్ శత్రువులకు అప్పగించింది. మన సైన్యం ఆధునికీకరణను నిలిపివేసింది. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టింది. అలాంటి కాంగ్రెస్ జాతీయ భద్రత గురించి మాకు పాఠాలు చెబుతోందని ప్రధాని మోడీ మండిపడ్డారు. కాంగ్రెస్‌లో వారి నాయకులు, విధానాలకే ఎలాంటి గ్యారంటీ లేదు. అలాంటి వారు మోదీ గ్యారంటీలను ప్రశ్నిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాల వారికి కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసింది. మాజీ ప్రధాని నెహ్రూను వారు గుడ్డిగా అనుసరిస్తున్నారు. రిజర్వేషన్లను ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మా హయాంలో ఎస్సీ, ఎస్టీలకు అన్ని పదవుల్లో విశేష ప్రాధాన్యం ఇచ్చాం. తొలిసారి ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతిని చేసింది ఎన్డీయే ప్రభుత్వం. కాంగ్రెస్ పాలకులు వారి కుటుంబీకులకు మాత్రమే అత్యున్నత పురస్కారాలను అందించారు. వచ్చే ఎన్నికల్లో మాకు 400 సీట్ల మెజార్టీ వస్తుందని ఖర్గే అంచనా వేశారు. అది మాకు ఆశీర్వాదంగా భావిస్తున్నా. కచ్చితంగా ఆయన అంచనా నిజమవుతుంది. ఆరోజు ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఆయనకు అంత స్వేచ్ఛ ఎలా లభించిందని నేను ఆశ్చర్యపోయా. బహుశా ఆ రోజు వారి స్పెషల్ కమాండర్లు ఇద్దరు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌ను ఉద్దేశిస్తూ ఆ రోజు సభకు రాలేదేమో అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని విమర్శల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ పదే పదే ఒకే ఉత్పత్తి ని ఆవిష్కరించాలని ప్రయత్నిస్తోంది. అందుకే వారి దుకాణం మూతబడుతోంది. వారు తమ యువరాజును స్టార్టప్‌గా తీసుకురావాలని భావిస్తున్నారు. కానీ, ఆయన కనీసం దేన్నీ స్టార్ట్ చేయడు అని ఎద్దేవా చేశారు. రాజ్‌పథ్‌ను కర్తవ్యపథ్‌గా ఎందుకు మీరు మార్చలేదు? వార్ మెమోరియల్ ఎందుకు ఏర్పాటు చేయలేదు? ప్రాంతీయ భాషలపై ఎందుకు దృష్టి పెట్టలేదు? అని మోదీ ప్రశ్నించారు. కులగణన అంటూ కాంగ్రెస్ చేస్తున్న డిమాండ్‌పై మోదీ మాట్లాడుతూ, దళిత్-పిచ్చా-ఆదివాసీలకు కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకమేనని ఆరోపించారు. ఎలాంటి రిజర్వేషన్లను, ముఖ్యంగా ఉద్యోగాల్లో కోటాకు తాను వ్యతిరేకమని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అప్పటి ముఖ్యమంత్రులకు లేఖ రాసారని, ఈ వర్గాలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇస్తే పని ప్రమాణాలు తగ్గిపోతాయని నెహ్రూ భావనగా ఉండేదన్నారు. ఒకప్పుడు వాళ్లే కాదనుకున్న ఈ డిమాండ్‌ను ఇప్పుడు వాళ్లే ప్రస్తావిస్తున్నారని ఎద్దేవా చేశారు. శామ్ పిట్రోడాను ప్రధాని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ మార్గదర్శకులలో ఒకరు అమెరికాలో కూర్చుంటారని, ఇటీవల ఆయన రాజ్యాంగ రూపకల్పనలో బాబాసాహెబ్ అబేంద్కర్ పాత్రను తక్కువ చేస్తూ, నెహ్రూ చాలా కీలక పాత్ర పోషించారంటూ చెప్పారని అన్నారు. కేంద్రంలో తమ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడానికి ఇంకెంతో దూరం లేదని ప్రధాని మోదీ అన్నారు. కొందరు దీనిని మోదీ 3.0 అని అంటున్నారని చెప్పారు. మోదీ 3.0లో వికసిత్ భారత్‌ను మరింత పటిష్టం చేస్తామని, రాబోయే ఐదేళ్లలో మెడికల్ కాలేజీలు పెరుగుతాయని, అనేక మంది డాక్టర్లు వస్తారని, చికిత్స ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు.

# గత పాలకుల పాపాలను ఎండగట్టాల్సిందే !

వేసవి ప్రారంభానికి సూచికగా శివరాత్రికి ముందే సూరీడు మెల్లగా వేడెక్కుతున్నాడు. ఎండలు బాబోయ్ అనేలా సూర్యగమనం మొదలయ్యింది. ఇక ఈయేడు కూడా ఎండలు మండించనున్నాయి. ఇదే క్రమంలో ఎన్నికల వేడి కూడా అంటుకుంటోంది. ఏప్రిల్‌లో ఎండలు సుర్రుమనేనాటికి ఎన్నికల వేడి కూడా తారా స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. తాజాగా తెలంగాణలో ఈ వేడి మరింత రాజుకునే అవకాశం ఉంది. ఓ వైపు పార్లమెంట్ ఎన్నికలకు ముందే తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అయినప్పటికీ, ఇప్పటికే శ్వేతపత్రాలతో గత కెసిఆర్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండగట్టింది. ఇప్పుడు మరోమారు కాళేశ్వరం సహా అనేక ప్రాజెక్టుల్లో అవినీతి, ధరణి వంటి సమస్యలను ప్రస్తావించడం ద్వారా బిఆర్‌ఎస్‌ను ఎండగట్టడానికి సిద్దం అవుతోంది. ఈ క్రమంలో కృష్ణాప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడంపై ఎదురుదాడికి బిఆర్‌ఎస సిద్ధం అవుతోంది. దీంతో ఈ సమావేశాలు వాడీవేడీగా సాగనున్నాయి. కెసిఆర్ అసెంబ్లీకి హాజరవుతారని అంటున్నారు. విపక్షం రేవంత్‌ను రెచ్చగొట్టి ట్రాప్‌లో పడేయాలని చూస్తుంది. అలాంటి ట్రాప్‌లో పడకుండా రేవంత్ రెడ్డి హుందాగా ఉండాలి. ఎందుకంటే రెచ్చగొట్టి రెచ్చిపోయేలా మాట్లాడించేలా చేస్తారని గుర్తించాలి. అయితే ఎన్నికల సమయంలో ఎలాంటి భాష వాడినా, ఎలాంటి విమర్శలు చేసినా చెల్లుతుంది. అధికారంలోకి వచ్చినందున సిఎం రేవంత్ రెడ్డి భాష విషయంలో సంయమనం పాటించాల్సిందే. హుందాగా ఉండాల్సిందే. మాటలను కూడా పరుషంగా వాడినా..అందులో అసభ్యత లేకుండా చూసుకోవాలి. రేవంత్ రెడ్డి రెండు నెలల పాటు సంయమనంగా ఉండగలిగారు. కానీ ఇప్పుడు ఆయన కొద్దగా మాటలతో కట్టు తప్పుతున్నారు. దారుణమైన భాషతో కేసీఆర్ పై ,బీఆర్ఎస్ పై విరుచుకపడుతున్నారు. ఆ భాష గతంలో కేసీఆర్ వాడిందేనని సమర్థించుకుంటున్నారు. రాజకీయాలు హుందాగా ఉండాలి. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ప్రజల ముందుంచాలి. తప్పు ఎవరిది ఒప్పు ఎవరిది అనేది.. నిజాలన్నీ ప్రజల ముందు పెడితే అర్థం చేసుకుంటారు. అందుకు అసెంబ్లీని వేదికగా చేసుకోవాలి. ఇంద్రవెల్లిలో నిర్వహించిన తెలంగాణ పునర్ నిర్మాణ సభలోనూ రేవంత్ రెడ్డి మాటలు తూలారు. ప్రభుత్వాన్ని పడగొడతామని మాట్లాడున్నారని వారిని పండబెట్టి తొక్కుతామని కట్టేసికొడతామని హెచ్చరికలు జారీ చేశారు. అయితే రెచ్చగొట్టేందుకు బిఆర్‌ఎస్ సిద్దంగా ఉంది. వారి ట్రాప్‌లో పడి రెచ్చిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిఎంగా రేంవత్ రెడ్డిపై ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అనేది ఎప్పుడూ ప్రభుత్వాలను ఇరుకున పెట్టడానికే ప్రయత్నిస్తుంది. కెసిఆర్ అధికారంలో ఉండగా ప్రతిపక్షాలకు మాట్లాడనిచ్చే అవకాశం ఇవ్వలేదు. అసెంబ్లీలో ఏది మాట్లాడినా మైక్ ఇవ్వలేదు. ఇప్పుడు స్వేచ్ఛ ఇచ్చారు గనక బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు చాన్స్ వస్తే వదులుకోరని అందరికీ తెలుసు. తన ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన పని సీఎం మీదనే ఉంటుంది. కానీ మాటలు జారడం వల్ల ప్రతిపక్షానికి దొరికిపోతారు. విలువల పతనం కొనసాగుతుందన్న ఆందోళన ప్రజాస్వామ్య వాదుల్లో వినిపిస్తోంది. ముఖ్యమంత్రి స్థానానికి ఓ గౌరవం ఉంటుంది. దాన్ని కాపాడాల్సిన బాధ్యత.. ఆ సీటులో కూర్చున్న వారికే ఉంటుంది. నాడు కేసీఆర్ అలా చేశారని ఈ రోజు రేవంత్ రెడ్డి అంతకు మించి చేస్తే..రేపు వచ్చే వాళ్లు మరింత దిగజారుస్తారు. అప్పుడు పోయేది ఆయా వ్యక్తుల పరువు కాదు.. సీఎం హోదా పరువని గుర్తించుకోవాలి. ఇకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు కక్ష సాధింపులకు పాల్పడతారని అందరూ అనుకున్నారు. కానీ ఆయన అలాంటి కక్ష సాధింపులకు ఇంకా పాల్పడలేదు. అలాంటివేమీ ఉండవని ఆయన చెప్పారు. రెండు నెలలపాటు అలాగే పరిపాలనచేశారు. ఎందుకంటే కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు ఎక్కువ. తెలంగాణలో కూడా అదే పరిస్థితి. కానీ రేవంత్ చాలా సున్నితంగా వ్యవహారాలను చక్కదిద్దుకుంటూ వెళ్తున్నారు. ఐఎఎస్,ఐపిఎస్, దిగువ స్థాయి పోలీసు అధికారుల పోస్టింగ్‌లు, పదోన్నతులు, భూముల వివాదాలు వంటి విషయంలో ఎక్కడా పార్టీ నేతల్ని కూడా నొప్పించకుండా.. అలాగని పైరవీలకు తలొగ్గకుండా పని చేసుకుంటూ పోతున్నారు. విధాన పరమైన నిర్ణయాల విషయాల్లో కూడా ఆయన తొందరపాటు ప్రదర్శించడం లేదు. పరిస్థితుల్ని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీ జీతాలిస్తున్నారు. నిధుల అందుబాటును బట్టి రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. నామినేటెడ్ పదవుల విషయంలోనూ లౌక్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలను గవర్నర్ తమిళిసై అంగీకరించేలా చేయడంలో ఆయన అంతులేని లౌక్యాన్ని ప్రదర్శించారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గతంలో తమిళిసై ప్రభుత్వ ప్రతిపాదనలు అనేకం పెండింగ్‌లో పెట్టారు. ఎంఎల్‌సిలుగా ప్రొ.కోదండరాం, అమీర్ అలీఖాన్ ఎంపిక సులభమయ్యేలా సఫలీకృతమయ్యారు. తర్వాత కోర్టు స్టేటస్ కో విధించింది. అది వేరే విషయం. కేంద్రంతో కూడా ఘర్షణ పూరిత వైఖరి కాకుండా సయోధ్యతో వ్యవహరిస్తూ మెహదీపట్నంలో ప్రధాన సమస్యగా ఉన్న స్కైవాక్ నిర్మాణానికి ప్రధాన ఆటంకంగా ఉన్న రక్షణ శాఖ భూములను అప్పగించేలా చేయడంలో విజయ వంతమయ్యారు. మెట్రో రెండో దశ విస్తరణ లోనూ ఆయన రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకు పెద్దపీట వేయలేదు. లోక్‌సభ ఎన్నికలు జరిగే ఏప్రిల్‌లోపు, ఎన్నికల కోడ్ వచ్చేలోపు మరికొన్ని హామీలు అమలు చేయడం ద్వారా ప్రజల విశ్వాసం పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో గత ప్రభుత్వ తప్పిదాలను కూడా ఎండగట్టాల్సిందే. అప్పుల పైనా నిలదీయాల్సిందే. అందుకు తగు విధంగా సన్నద్ధం కావాలి. విపక్షాన్ని దోషిగా నిలబెట్టాల్సిందే. తెలంగాణను అభివృద్ధి చేశామన్న ముసుగులో అప్పులు చేసిన బిఆర్‌ఎస్‌ను ప్రజలముందు దోషిగా నిలబెట్టే క్రమంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు సమిష్టిగా పోరాడాలి.

# మేడారంలో జనజాతర సందడి





- కన్నెపల్లిలో గుడిమెలిగే పండగ ప్రారంభం
- గిరి జాతరకు భారీగా తరలిరానున్న భక్తజనం

**ములుగు,ఫిబ్రవరి7 :** ములుగు జిల్లా మేడారంలోని కన్నెపల్లిలో గుడిమెలిగే పండుగ ప్రారంభమైంది. మేడారంలోని సమ్మక్క, కన్నెపల్లిలో సారలమ్మ ఆలయాల్లో పూజారుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారం మహాజాతర ప్రారంభానికి నాందిగా గుడిమెలిగే పండుగ చేస్తామని పూజారులు తెలిపారు. గుడిమెలిగే పండుగలో భాగంగా సమ్మక్క, సారలమ్మ ఆలయాల పైకప్పులను గడ్డితో పూజారులు కప్పారు. సమ్మక సారలమ్మ జాతర ఉండడంతో భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. భక్త జనసందోహంతో మేడారం సందడిగా మారనుంది. పెద్ద ఎత్తున్న బంగారాన్ని సమ్మక సారలమ్మకు భక్తులు సమర్పిస్తుంటారు. ప్రభుత్వం కూడా సదుపాయాలు కల్పించి, భక్తులకు ఇబ్బదులు రాకుండా చేస్తోంది. రెండేళ్ల కోమారు జరగే సమ్మక్క, సారలమ్మ జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవంగా ఘనతను చాటుకోనుంది. ఉత్తరాదిలో జరిగే కుంభమేళాకు తీసిపోని విధంగా ప్రజలు ఈ జాతరను ఆరాధిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తజనులు పోటెత్తుతున్న తీరు చూస్తుంటే మేడారంనకు ఉన్న ప్రత్యేకత వేరుగా చెప్పనక్కరలేదు. రెండేళ్లకు ఒకసారి వచ్చే జాతర కావడంతో పాటు తెలంగాణ గిరిజన జాతర కావడంతో

ప్రపంచ గుర్తింపు దక్కింది..మేడారం ఉత్సవానికి జాతీయ హోదా రావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటు న్నారు. అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటి నుంచే కృషి చేయాల్సి ఉంది. ప్రజల్లో ఎంతో భక్తి విశ్వాసం ఉంటే తప్ప ఈ జాతరకు ఇంతటి ఆదరణ దక్కదు. లక్షలాదిగా ప్రజలు నాలుగు రోజులుగా తరలివచ్చి గద్దెలను దర్శించుకుని అమ్మవార్లకు మొక్కులు చెల్లిస్తారు. అన్నింటికి మించి ప్రభుత్వం ఇక్కడ చేసిన ఏర్పాట్లు అమోఘం. ముఖ్యంగా మంత్రులు సీతక్క, కొండా సురేఖలు అన్నీ తామై అధికారులను నడిపిస్తున్నారు. ఏటా లక్షలాదిగా తరలివచ్చిన భక్త జనం అమ్మవార్లను దర్శించుకుం టున్నారు. మొక్కులు, పూజలతో మేడారం ఆధ్యాత్మిక వనంగా మారుతోంది. ఇక్కడి రావడం ఎంతో అదృష్టమని అత్యధికులు ఆనందపారవశ్యం చెందుతారు. ఆ అనుభూతి మాటల్లో చెప్పలేమంటున్నారు. చిన్నపాటి కుగ్రామంలో లక్షలాది మందికి అధికారులు సకల ఏర్పాట్లు చేయడమంటే ఒక సవాలే. అయినా దానిని సక్రమంగా చేపట్టిన తీరు అభినందించకుండా ఉండలేం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక సౌకర్యాలు అనుకున్న స్థాయిలో లేకున్నా ఎక్కడా ఇబ్బందులు రాకుండా అధికారులు తమ ప్రతిభను, చిత్తశుద్దిని రెండేళ్లకోమారు చాటుకుంటున్నారు. అధికారులు కూడా అంకితభావంతో పని చేస్తారు. సమైక్య రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతరకు దక్కాల్సిన ప్రాముఖ్యం దక్కకుండా పోయింది. తెలంగాణ ఆత్మగౌరవానికి నిజమైన ఘన వారసత్వాన్ని అందించిన మహాతల్లుల జాతర ఏర్పాట్లకోసం ఈసారి దాదాపు 15కోట్లను కేటాయించారు. మేడారం సమ్మక్క-సారక్కలు ఆత్మగౌరవానికి, ధిక్కార సంస్కృతికి ప్రతీకలని చెప్పుకుంటారు. గిరిజనులు తమ ఆరాధ్యదైవాలను కొలిచే జాతర. నియంతృత్వ ధిక్కారానికి, పోరాట పటిమకు నిలువెత్తు ప్రతిరూపం. ఈ మహాజాతర ఘనంగా నిర్వహించాలన్న సంకల్పాన్ని ప్రభుత్వం ప్రకటించింది. మేడారం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రులు ప్రకటించారు. ఈ మహాజాతర భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రపంచమే అబ్బుపడేరీతిలో ఏర్పాట్లు చేస్తాం అని మంత్రి సీతక్క చెప్పారు. ఇకపోతే జంపన్న వాగులో నీరు లేకపోవడం వల్ల లక్నవరం చెరువు నుంచి నీటిని విడుదల చేయాల్సి వస్తోంది. భక్తులు అత్యంత పవిత్రంగా జంపన్నవాగులో స్నానమాచరిస్తారు. ఆ వాగు కలుషితం కాకుండా చూడాల్సి ఉంది. భక్తులు జాతర జరిగే సమయం లోనే కాదు.. ఇక్కడికి వచ్చి నిరంతరాయంగా వచ్చి తల్లుల దీవెనలు పొందుతున్నారు. గద్దెలను దర్శించి మొక్కులు తీర్చుకుంటారు. ఇందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో ఎక్కడాలేనివిధంగా గిరిజన సమాజమే కాదు మిగితా సమాజం తండోప తండాలుగా వచ్చి వెళ్తుంటారు. అందుకు అనుగుణమైన ఏర్పాట్లు చేస్తే భక్తులకు ఇబ్బందులు రావు. మేడారంలో నాలుగురోజులు జరిగే సమ్మక్క సారక్క మహాజాతర బుధవారం ప్రారంభమైంది. మేడారంలో గద్దెలపై కొలువుదీరిన వనదేవతలను దర్శించు కోవడానికి లక్షలాదిమంది తరలివస్తారు. భక్తితో మొక్కులు చెల్లించుకుంటారు. తల్లులిద్దరూ గద్దెలపై కొలువుదీరే నాటికి దర్శనానికి భక్తులు పోటెత్తుతారు. తెలంగాణ నుంచే కాకుండా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి లక్షలాదిగా తరలివస్తారు. ఆ సమయంలో క్యూలైన్లు, గద్దెల ప్రాంగణం కిక్కిరిసి పోతుంది. జంపన్నవాగు పుణ్యస్నానాలతో పులకించిపోతుంది. వనదేవతలకు ఎత్తుబంగారం, ఒడిబియ్యంతో మొక్కులు సమర్పించి తల్లీ సల్లంగ సూడు.. రెండేళ్లకోసారి వస్తాం అంటూ తిరుగు ప్రయాణం అవుతారు.

# రాజకీయంగా పట్టు పెంచుకుంటున్న షర్మిల

- వ్యూహాత్మకంగా ఎపి సమస్యలపై అడుగులు
- విభజన సమస్యలపై కేంద్రంతో పోరాడాలని సవాల్
- ఎపి సమస్యలపై తమతో కలసి రావాలంటూ పిలుపు
- అధికార, విపక్ష పార్టీలను నిలదీస్తూ లేఖలు




**అమరావతి,ఫిబ్రవరి7 :** ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాజకీయ దూకుడు పెంచారు. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఎపి రాజకీయాల్లో తన ప్రత్యేకతను చాటుకునే లా సమస్యలపై నిలదీస్తున్నారు. అందులో అధికార, విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతున్నారు. గత నెలలో పార్టీ బాధ్యతలు చేపట్టిన ఆమె.. ఒకవైపు పార్టీని పరుగులు పెట్టించడంతోపాటు, మరోవైపు రాష్ట్ర ప్రయోజనాల విషయంలో పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సమయంలో ప్రత్యేక హోదా సహా పోలవరం, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన సీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధుల అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రధానికి లేఖ రాశారు. అనంతరం.. ఢిల్లీలోని ఏపీ భవన్ కేంద్రంగా నిరసన కూడా వ్యక్తం చేశారు. ఇక, ఇప్పుడు మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏపీ విభజన చట్టంలోని అంశాలను అమలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకుని రావాలని కోరుతూ..ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ప్రతిపక్షనేత తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు లేఖలు సంధించారు. వేర్వేరుగా రాసిన ఈ లేఖల్లో విషయం ఒక్కటే అయినా షర్మిల.. రాష్ట్ర సమస్యలను ప్రస్తావించారు. వీటిపై ఇప్పుడే స్పందిం చాలని.. ఎన్నికల వేళ కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని ఆమె సూచించారు. ఏపీ సీఎం జగన్‌కు, టీడీపీ అధినేత చంద్రబాబుకు రాసిన లేఖల్లో షర్మిల.. పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రత్యేక హోదా సహ విభజన హామీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హక్కు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 10 ఏళ్లుగా చేసిన ద్రోహం అసెంబ్లీ వేదికగా చర్చించి హామీలన్నింటినీ వెంటనే అమలు చేసేందుకు అసెంబ్లీలో ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కుల తీర్మానాన్ని వెంటనే ఆమోదించి కేంద్రానికి, రాష్ట్రపతికి పంపాలని సీఎం జగన్‌కు సూచించారు. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం గడిచిన పదేళ్లలో అటు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో మొదటి ఐదేళ్లు టీడీపీ, ఇప్పుడు వైసీపీ పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్నా పునర్విభజన చట్టంలో పొందు పరిచిన హామీలు ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరం, అత్యంత బాధాకరమని షర్మిల పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటులో భాగంగా ప్రత్యేక హోదా సహ పోలవరానికి జాతీయ హోదా వంటి ముఖ్యమైన హామీలు పొందుపరిచారు. కానీ విభజన అనంతరం కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీజేపీ ఆ హామీలను పూర్తిగా పక్కనపెట్టేసింది. నాడు బీజేపీతో అప్రకటిత పొత్తులో ఉన్న మీ పార్టీ.. ఐదున్నర కోట్ల ప్రజల ఆశలను, ఆశయాలను తీర్చే హామీలను సాధించుకోవడానికి పోరాటం చేయలేదని తన లేఖలో షర్మిల ప్రస్తావించారు. జరిగిన అన్యాయాన్ని సరిచేస్తామనే వాగ్దానంతో 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. కానీ పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదు, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పుడైనా విభజన సమస్యలపై స్పందించాలని షర్మిల సూచించారు. 2014లో అధికారంలోకి వచ్చాక కేంద్రంలోని బీజేపీతో పొత్తులో ఉండి కూడా ప్రత్యేక హోదా సాధించలేకపోయాం. అటు పోలవరం పునరావాసంతో కలిపి వ్యయం భరిస్తూ కేంద్రం కట్టాలని చట్టంలో ఉన్నా నేటికీ ప్రాజెక్టు నిర్మాణం ముందుకు కదలట్లేదు. అయినా విభజన హామీలపై టీడీపీ నిలదీసే ప్రయత్నం చేయడం లేదు. హోదా కావాలని ఒకసారి, హోదా అవసరం లేదని మరోసారి మాట మారుస్తూ ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆశలపై నీళ్లు చల్లిన మీరు ఇప్పటికైనా కళ్లు తెరవాలని టీడీపీ అధినేత చంద్రబాబుకు సూచించారు. విభజన జరిగి పదేళ్లయినా ఇప్పటికీ ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు నైరాశ్యంలో ఉండి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఏంటని అల్లాడిపోతున్నారు. తమ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే విభజన హామీల అమలు కోసం ఎదరు చూస్తున్నారు. ఆనాడు సిరి సంపదలు,

సంక్షేమం, అభివృద్ధితో పాటు దేశానికే అన్నపూర్ణగా ఆదర్శంగా నిలిచిన రాష్ట్రం, నేడు అన్నిరంగాల్లో నిర్లక్ష్యానికి గురవుతున్న విషయాన్ని మీరు గమనిస్తూనే ఉన్నారు. ప్రత్యేక హోదా అన్నిటికీ సంజీవని అని చెప్పిన మీ పార్టీ.. మళ్లీ మాతో కలిసి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం పోరు ఉధృతం చెయ్యాలని మేము కోరుకుంటున్నాం అని షర్మిల తెలిపారు. ప్రజల గొంతుకగా, వారి ఆశలకు దర్పణంగా, నిబద్ధతతో విభజన హామీలపై కలిసి పోరాడదామని కాంగ్రెస్ పార్టీ తరపున షర్మిల పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ప్రతిపక్షాలన్నీ ఏకమై, రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రంకోసం నిలబడి, కలబడాలని పిలుపునిస్తున్నాము.

అఖిల పక్షాన్ని తీసుకువెళ్లి ఢిల్లీలో మన రాష్ట్ర గళం విప్పాలని ప్రతిపక్షాలన్నీ కలిసికట్టుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని, ఒత్తిడి తీసుకురావాలని, దీనికోసం మీరు మాతో కలిసిరావాలని విజ్ఞప్తి చేస్తున్నము. దీనికి మీరు చొరవ చూపితే, కాంగ్రెస్ అన్నివిధాలుగా సహకరిస్తుందని, రాష్ట్ర భవిష్యత్తు తరవాతే మాకు ఏదైనా అని కాంగ్రెస్ పార్టీ తరపున తెలియజేస్తున్నామని షర్మిల పేర్కొన్నారు.

# విశాఖ ఉక్కు..పోలవరం పడకేసినట్లే

**కేంద్రంతో ప్రత్యక్ష పోరుకు కదలని నేతలు**

**పోలవరం నిధులపై నిలదీయలేని బేలతనం**

**ప్రజా ఉద్యమాలను లక్ష్యంచేయని కేంద్రం**

**విశాఖపట్టణం,ఫిబ్రవరి7 :** ఎన్నికలకు మరో నెల మాత్రమే గడువు ఉంది. ఇప్పటికే రాజధాని రగడ అలాగే ఉండిపోయింది. పోలవరం పూర్తి కాలేదు. ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. అలాగే రాజధాని లేకుండా కాలం గడిపేశారు. దీనికితోడు విశాఖ ఉక్కు వ్యవహారంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మౌనం వహిస్తోంది. కేంద్రాన్ని నిలదీసే చర్యలకు పూనుకోవడం లేదు. అధికార, విపక్షాలు ఉమ్మడిగా కేంద్రాన్ని నిలదీయలేకపోతున్నాయి. అందరిదీ అధి కార యావ కావడంతో కేంద్రం విషయంలో గట్టిగా పోరాడ లేకపోతు న్నారు. ఈ విషయంలో కార్మికులు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ప్ర జా సంఘాలు, లెఫ్ట్ పార్టీలు మాత్రమే వారికి మద్దతుగా పోరాడు తున్నా యి. కేంద్రం తీరును ఎండగట్టడం లో సిఎం జగన్ ఎందుకనో భయపడు తున్నారు. . విశాఖ ఉక్కుపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో సిఎం జగన్ ప్రధాని మోడీకి లేఖ రాసి చేతలు దులుపుకున్నారు. కేంద్రాన్ని ఇలదీసేంత బలం లేదని ఒప్పు కున్నారు. కేంద్రంలో మైనార్టీ ప్రభుత్వం ఉంటే తప్ప మనం నిలదీయలేమని రోక్షంగా అంగీకరించారు. అధికారంలో ఉన్నం దున కేంద్రాన్ని నిలువరించే బాధ్యత నుంచి ఆ పార్టీ కూడా తప్పుకో జాలదు. నిజానికి దివంగత రాజశేఖర్ రెడ్డి లాంటివారు ఉండివుంటే ఇలా జరిగేదా అన్న ప్రశ్న వస్తోంది. ప్రధాని మోడీయే కాదు..సోనియాను కూడా ఎదరించే సత్తా ఉన్న నేత దివంతగ వైఎస్ మాత్రమే. ఆయన తనయుడిగా జగగన్ ఆ సత్తా చాటలేకపోతున్నారు. కార్యనిర్వాహక రాజధాని పేరిట విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పార్టీ పునాదులను మరింత పటిష్ఠం చేసుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విశాఖ స్టీల్ సవాల్ కానుంది. విశాఖకు రాజధానిని తరలిస్తున్నట్లు చెబుతున్న సిఎం జగన్ విశాఖకు మకుటాయమానంగా ఉన్న విశాక ఉక్కు విషయంలో నిర్లిప్త ధోర ణిలో ఉన్నారు. అయినా విశాఖకు రాజధాని తరలించలేక పోయారు. ఇప్ప టికైనా వివిధ అంశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేంద్రంపై ఒత్తిడి పెంచితేనే జగన్‌పై ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. కేంద్ర నిర్ణయాన్ని ప్రతిఘ టిస్తారా? లేక రాజీ పడిపోతారా? అన్నది తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.. ప్రత్యేక హోదాను అటకెక్కించినట్టుగా విశాఖ ఉక్కు విషయంలో కూడా మౌనంగా ఉండిపోతే జగన్‌కు నష్టమే తప్ప లాభం లేదని గుర్తించాలి. ముఖ్యమంత్రి జగన్ బాటలోనే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు కూడా కేంద్ర పెద్దలకు భయపడి విశాఖ ఉక్కు విషయంలో మెతక వైఖరి అవలంబిస్తే టిడిపికి కూడా పుట్టగతులు ఉండవు. అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల పక్షాన ముందుండి పోరాటం చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షంగా తెలుగుదేశంపై అధికంగా ఉంది. విశాఖ ఉక్కును కాపాడుకోవడానికైనా రాజకీయ పార్టీలు విభేదాలు పక్కనపెట్టి ఉమ్మడి పోరాటాలకు సిద్దం కావాలి. రాజధాని కూడా లేకుండా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని కోసం రైతులు తమ భూములను త్యాగం చేస్తే, ఇప్పుడు వారిని ఎగతాళి చేస్తున్నారు. రాజధాని అమరావతి అంటే 29 గ్రామాల ప్రజల సమస్యగానే చూస్తున్నారు. అలాగే అదేదో చం ద్రబాబు భూ సమస్యగా చూస్తున్నారు. దీంతోపాటు కేంద్రంతో ఢీకొనలేని స్థితిలో సిఎం జగన్ ఉన్నారు. రాజధాని ఉన్నా లేకపోయినా ఒక్కటే అన్న ధోరణి కనిపిస్తోంది. దీంతో అమరావతి అస్తిత్వం ప్రశ్నార్థకంగా మారింది. భూములిచ్చిన రైతులు చేస్తున్న పోరాటం అధికార పార్టీని కదిలించలేక పోతోంది. ఇతర ప్రాంతాల ప్రజలు కూడా రాజధాని వ్యవహారం తమది కాదన్నట్లుగా ఉదాసీనంగా ఉంటున్నారు. అమరావతి తర్వాత పోలవరం ప్రాజెక్టు కూడా ఈ జాబితాలో చేరిపోయింది. పూర్తిస్థాయిలో రిజర్వాయర్ నిర్మి ంచడానికి అవసరమైన నిధులు ఇవ్వడానికి కేంద్రం ససేమిరా అంటున్నా, రాష్ట్ర ప్రభుత్వం కూడా నోరెత్తలేక పోతోంది.

## కాంగ్రెస్, బిజెపి తప్పుడు ప్రచారాలను

# దీటుగా తిప్పి కొట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

అదైర్యపడవద్దని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్, మండల అధ్యక్షులు మారుపాటి మహేందర్ రెడ్డి, ముల్కనూర్ పట్టణ అధ్యక్షులు శనిగరం సదానందం, జెడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, మాజీ ఎంపీపీ సంగ సంపత్, ఎంపీటీసీలు అప్పని పద్మ, బొల్లంపల్లి రమేష్, సీనియర్ నాయకులు సయ్యద్ షరీఫొద్దీన్, ఎంపీటీసీల పురం అధ్యక్షులు మండల సురేందర్, నవాబ్ పాషా, రజనాచారి, భీమదేవర పల్లి ఎంపీటీసీ సాతురి రమ ఆంజనేయులు, తప్పకుండా ఆలయ మాజీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, గూడ రాజ్ కుమార్, మ్యాక లాజ రస్ టిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





## ట్రస్మా జగిత్యాల జిల్లా కార్యావర్గానికి ఘన సన్మానం

కోరుట్ల ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):





స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్లో నూతనంగా ఎన్నికైన ట్రస్మా జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని కోరుట్ల పట్టణ ట్రస్మా సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు బండి మహాదేవ్, బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, ఎం. ఏ. భారీ,ఆకుల రాజేష్ నగునూరి గంగాధర్, కుందారపు మహేందర్ మరియు రమేష్ లు మాట్లాడుతూ మా మీద నమ్మకం తో జిల్లా సంఘ భాధ్యతలను అప్పజెప్పినందుకు మా భాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ ఏ పాఠశాలకు సమస్య ఏర్పడిన ఆ సమస్య తీర్చడంలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ ట్రస్మా నాయకులు తుమ్మనా పల్లి సత్యనారాయణ, చౌకి రమేష్, కూడేల్ రాజేంద్ర ప్రసాద్, సిద్దార్థ, బాలాజీ దామోదర్, దీపక్, నాగభూషణం, శ్రీధర్, సతీష్, జాప నరేష్, రాజమల్లయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అబాకస్ మండల స్థాయి పరీక్షలు

కోరుట్ల ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



కోరుట్ల పట్టణం లోని రథలాపంప్ వద్ద గల రైసింగ్ స్కూల్లో మండల స్థాయి జోనల్ అబాకస్ పోటీ పరీక్షలు టెక్నికల్ అసిస్టెంట్ శివ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో ఎంపికైన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పరీక్ష కు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ కూడేల్ రాజేంద్ర ప్రసాద్, కూడేల్ లిఖిత చిప్ప మోహన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంకు విరాళం అందజేసిన దాతలు

కొడిమ్యాల ఫిబ్రవరి 07( ప్రజామంటలు):



కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కొడిమ్యాల గ్రామానికి చెందిన ముమ్మడి బ్రహ్మయ్య-దేవేంద్ర వారి పెద్ద కుమారుడు శ్రీనివాస్ రెండవ కుమారుడు కోడలు అజయ్ కుమార్-శ్రవంతి, మూడవ కుమారుడు అరవింద్, మనుమరాలు హన్విక ల కుటుంబం ఆలయానికి "శాశ్వత చందా దారులు"గా 25,216/-(ఇరువై అయిదు వేల రెండు వందలపదహారు రూపాయలు) ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేసి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి , అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి గ్రామస్తుల తరఫున నిర్మాణ కమిటీ తరఫున భక్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు.

## మల్లన్న పట్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

సారంగా పూర్ ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



మండలములోని లక్ష్మి దేవి పల్లి గ్రామానికి చెందిన బోల్లే గంగయ్య ఇంట్లో మల్లన్న పట్నాలు కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు ఎక్కల దేవి మల్లయ్య, మల్లేశం, సాంబారి గంగాధర్, జక్కుల నరేష్, ఉపేందర్, మేకల శేఖర్, లక్ష్మీనారాయణ, కుంటాల లక్ష్మీరాజం, మత్తులూరి శంకర్, ఎండబెట్ల ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయలి

### ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ముక్రం

జగిత్యాల ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగాచేపట్టిన బంధును విజయవంతం చేయాలని ఏ ఐ టి యూ సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం కోరారు. ఈమేరకు బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం భవన నిర్మాణ జిల్లా కార్యదర్శి రామిల్ల రాంబాబు లు కలిసి,సమ్మె నోటీసు ఇచ్చారు. ఈనెల 16న కార్మికుల సమ్మెలోఅన్ని రంగాల కార్మికులు పాల్గొనలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు కిరణ్, మహేష్, దేవదాస్, రమేష్, రాములు, అతిక్, ధర్మయ్య, సమీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ దిగ్గజం పొత్తూరి

## ఫిబ్రవరి 08, పొత్తూరి వెంకటేశ్వరరావు జయంతి



**రామ కిష్టయ్య సంగన భట్ల**

**9440595494**

పొత్తూరి వెంకటేశ్వరరావు... తెలుగు పత్రికా పాఠకులకు సుపరిచితమైన పేరు. అయిదు దశాబ్దాలకు పైగా పత్రికా రంగంలో మమేకమై, తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన తెలుగు జర్నలిజానికి సాధికారిక గుర్తు ఆయన. విలువలకు ప్రాదాన్యత ఇచ్చి, కట్టుబడి, ఎన్నడూ రాజీ పడని అరుదైన వ్యక్తిత్వం ఆయనది. ఒక ట్రెండ్ సెట్టర్ గా నేటి తరానికి అచ్చమైన స్వచ్ఛమైన మార్గదర్శి పొత్తూరి. 1934 ఫిబ్రవరి 8వ తేదీన గుంటూరులో జన్మించిన డాక్టర్ పొత్తూరి వెంకటేశ్వరరావు 1957 లో ఆంధ్ర జనతా పత్రికలో తొలిసారిగా ఆయన పాత్రికేయుడిగా, తొలి అడుగు వేశారు. ధృఢ చిత్తులై, వృత్తి నిబద్దత, నిజాయితీ, బాధ్యతల విషయంలో ఎన్నడూ వెనకడుగు వేయనే లేదు. ఈనాడు, ఆంద్రభూమి, ఆంధ్రప్రభ, వార్త దినపత్రికల్లో ఎక్కడ పని చేసినా తన ప్రత్యేక ముద్రలు వేశారు. పొత్తూరి ఐదు దశాబ్దాలకు పైగా తెలుగు పత్రికా రంగంలో అనేక యాజమాన్యాలను, సంఘటనలను, సందర్భాలను, పరిణామాలను, మార్పులను గమనించారు. తనదైన ప్రత్యేక శైలి సంపాదకీయాలు రాశారు. పొత్తూరి అంటే ఒక ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమి అధ్యక్షుడిగా వ్యవహరించారు. తెలుగు భాషా వికాసానికి, సాహిత్యాభివృద్ధికి నిరంతర కృషి చేశారు. ఎందరో సాహితీ వేత్తలకు వెన్నుదన్నుగా నిలిచి నిలిచి భాషాభ్యున్నతికి చేయూత అందించారు. దాదాపు నూట యాభై యేళ్ళ తెలుగు పత్రికా చరిత్ర గురించి సంపూర్ణ అవగాహన కలిగి, స్వయంగా ఒక సకల విషయ సంగ్రహ నిధిగా నిలిచారు. పత్రికా రచనల పట్ల, తెలుగు సాహిత్యం పట్ల అయన అంకిత భావం సాటిలేనిది. అందుకే తెలుగు పత్రికా రంగంలో మేటి సంపాదకులుగా పొత్తూరి గుర్తింపు పొందారు. సాహిత్య, సాంస్కృతిక, సాంఘిక, చమత్కార, జ్ఞాన, విజ్ఞాన, రాజకీయ ఒక్కటేమిటి పాత్రికేయులకు ఉండాల్సిన అన్ని అంశాలలో అపారమైన జ్ఞాన సంపన్నులుగా అసమాన ప్రతిభ కనబరిచారు. "నాటి పత్రికలు విలువలు పాటించేవి. సంపాదకులు నడిపించేవారు. నేడు పరిస్థితి వేరు. యజమానులే నడిపిస్తున్నారు. పత్రికల ప్రతులు ఎక్కువ సంఖ్యలో అమ్ముకోవడానికి తాపత్రయ పడుతున్నారు. విలువలు పడి పోయాయని" తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తుండే వారు. యాజమాన్యాల భావజాలాలు అనుగుణంగా కాకుండా, సర్వ స్వతంత్రులుగా వ్యవహరించే వారు. కొన్ని సందర్భాలలో యాజమాన్యం ఆంక్షలు విధించితే, రాజీ పడక, రాజీనామా చేసి వెళతానని నిక్కచ్చిగా చెప్పేవారు పొత్తూరి వెంకటేశ్వరరావు. ఆయన వ్యాస పరంపర ఎంతో విలువైన సమాచారాన్ని విలువ కలిగిన సమాచార యుక్తంగా సామాన్య భాషలో, సూటిగా ఆకర్షణీయంగా ఉండేవి. తుదిశ్వాస వరకు జర్నలిజం విలువలకు కట్టుబడి తనదైన విలక్షణ వ్యక్తిత్వానికి దర్పణంగా నిలిచిన ధన్యజీవి పొత్తూరి. నాటి పత్రికల మేటి విలువలు: చింతన, చిరస్మరణీయులు, కాశీనాధుని నాగేశ్వరరావు, పారమార్థిక పదకోశం తదితర రచనలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నక్సలైట్లతో జరిపిన చర్చల్లోపౌర స్పందన వేదిక సభ్యుడిగా పొత్తూరి క్రియాశీల పాత్ర పోషించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణలకు గౌరవ సంపాదకత్వం కూడా వహించారు. లోకాయుక్త కమిటీలో జ్యుడీషల్ సభ్యుడిగా, సలహాదారుగా పొత్తూరి పనిచేశారు. పొత్తూరి వెంకటేశ్వరరావు బ్రిటీష్ లైబ్రరి సభ్యత్వం కలిగి ఉన్న అపురూప గౌరవం దక్కించు కున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పొత్తూరి రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక రాష్ట్ర వాదనకు ఆయన మద్దతు తెలిపారు. 2020 మార్చి 5న పొత్తూరి లోకాన్ని వదిలి వెళ్లారు.

# పాత్రికేయులు యాదగిరికి ఘన సన్మానం

:


హుజురాబాద్ కు చెందిన సీనియర్ పాత్రికేయులు మండల యాదగిరి 28 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వివిధ పార్టీల, సంఘాల నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు మహ్మద్ ఖలీద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం పలువురు నాయకులు యాదగిరి తో కేక్ కట్ చేయించి కేక్ లు, స్వీట్స్ తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1996 ఫిబ్రవరి లో పాత్రికేయ వృత్తిని చేపట్టి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో సామాజిక, ప్రజా సమస్యలపై తన కలం గళం విప్పుతూ విశేషంగా కృషి చేశారన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే ఎన్నో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తన వంతుగా పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. నీతి నిజాయితీగా పాత్రికేయ వృత్తిలో 28 వసంతాలు పూర్తి చేసుకున్న మండల యాదగిరి ఆ వృత్తికే గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంపీ కాలిద్ హుస్సేన్, ఎండి ఆలిం, ఉప్పు శ్రీనివాస్ పటేల్, గొట్టి జమదగ్ని, ఇప్పలపల్లి చంద్రశేఖర్, రావుల రాజేష్, దాట్ల ప్రభాకర్, ఎస్కే జలీల్ ఎండి రియాజ్, ప్రముఖ కవి నాగుల సత్యం గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జి తులసి లక్ష్మణమూర్తి, సీనియర్ పాత్రికేయులు పరాంకుషమ్ కిరణ్ కుమార్, గడ్డం హర్షవర్ధన్, సబ్బని వెంకటేష్, బద్దుల రాజ్ కుమార్, అంజి తదితరులు పాల్గొన్నారు.




## అనుమతి లేకుండానే జిలేటిన్ స్టిక్స్ , డిటోనేటర్ పేలుడు పదార్థాల వినియోగం

- గ్రామశివారులో మొగుతున్నా బాంబుల మోతలు
- హడలెత్తి పోతున్న పశు పక్షాదులు, రైతులు
- పట్టించుకోని అధికారులు

వేలేరు ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



వేలేరు మండలంలోని పలు గ్రామాల్లో పేలుడు పదార్థాలు వాడకం జోరుగా సాగుతోంది. గ్రామశివారుల్లోని మిట్ట ప్రాంతాల్లో భూమి చాదును కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారులు జిలేటిన్ స్టిక్స్ పేలుడు పదార్థాలను విరివిగా వాడుతున్నారు. దీనితో గ్రామ శివారుల్లో బాంబుల మోత మోగుతుంది. పేలుడు పదార్థాలు వాడాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సిందే. అనుమతి లేకుండా వినియోగిస్తే శిక్షార్హులు అవుతారనే విషయం తెలిసి కూడా పేలుడు పదార్థాలు వాడుతున్నారు. పేలుడు పదార్థాలు ఎక్కడి నుండి సరఫరా చేస్తున్నారు, రవాణా ఎలా సాగుతుందని తెలియాల్సి ఉంది. ఇంత జరుగుతున్నా అధికారులు స్పందించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులకు నిజంగానే సమాచారం లేదా, లేక తెలిసి కూడా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు చుట్టుపక్కల ఉన్న మండలాల నుంచి విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు.

## గల్ఫ్ దేశాల్లో పర్యటించాలని సీఎం రేవంత్‌కు ఆహ్వానం

### గల్ఫ్ సంక్షేమానికి బడ్జెట్ కు విజ్ఞప్తి

హైదరాబాద్ ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



రాబోయే బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావుకు టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి బుధవారం సచివాలయంలో ఒక వినతిపత్రం సమర్పించారు. సమగ్ర ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మార్చి నెలలో గల్ఫ్ దేశాలు పర్యటించాలని గల్ఫ్ కార్మికులు కోరుతున్నారని భీంరెడ్డి వివరించారు. సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ రావు గల్ఫ్ కార్మికుల సంక్షేమం, గల్ఫ్ దేశాల పర్యటన గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసికెళతానని అన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కార బాధ్యత నాదే సీఎం దృష్టికి తీసికెళ్తా

### ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ

### ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్సీ కి వినతి



జగిత్యాల ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించడానికి తానే భాధ్యత తీసుకుంటానని మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ల కు హామీ ఇచ్చారు. బుధవారం జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల వ్యవస్థ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి మీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కారం చేసే విధంగా పాటుపడుతానని చెప్పారు. గ్రామాల్లో వ్యవసాయ, కూలీలకు ఉపాధి కల్పించడం కోసం ఆనాడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం సోనియాగాంధీ నాయకత్వంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపొందించిందని పేర్కొన్నారు. దీంతో గ్రామాల్లోకూలీలకు ఉపాధి లభిస్తుందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారి డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంటుందని జీవన్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ల కు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం అధ్యక్షుడు గడ్డం రమేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు గౌడికర్ శ్రీనివాస్, సదానందం, మామిడాల మల్లేశం, పడిగల లక్ష్మణ్ ,కోలపాక రాజు, గోనెపల్లి మహేష్ , రాచర్ల రమేష్, మేడిపల్లి గంగాధర్, జిల్లాలోని అన్ని మండలాల ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో బ్రెడ్ పండ్ల పంపిణీ

మెట్ పల్లి ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుప్రీమ్ కోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరమ్ చంద్ జన్మదిన సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి. రయిూజుద్దిన్ ఆధ్వర్యంలో రెగుంట గ్రామంలో గల నివేదిత వృద్ధ ఆశ్రమంలో బ్రెడ్ పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రేగుంట ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కరమ్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేగుంట ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిమ్మల జలంధర్ రెడ్డి, పండుగుల సంజీవ్, సామ మోహన్ రెడ్డి, నేరెళ్ళ రాజీ రెడ్డి, ముదంపల్లి శేఖర్, బొమ్మెన మహేశ్, అడ్వకేట్ సురభి అశోక్, ఎండి. ఖలిడ్, ఆసిఫ్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.



# హామీల అమలుపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ సర్కారు

**మాజీ స్పీకర్ మధుసూదనాచారి**

**రామ కిష్టయ్య సంగన భట్ల**





గత శాసనసభ ఎన్నికలలో ఏమాత్రం అవగాహన లేకుండా కాంగ్రెస్ నేతలు హామీలు ఇచ్చారని, వాటి అమలుకు ప్రస్తుత ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోందని తెలంగాణ రాష్ట్ర తొలి శాసన సభాపతి, ప్రస్తుత శాసన మండలి సభ్యులు సిరికొండ మధుసూదనాచారి అన్నారు. శ్రీ లక్ష్మీ నృసింహ గార్డెన్ లో ధర్మపురి నియోజకవర్గ స్థాయి భారత రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశంలో పాల్గొన్న మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ, పెద్దపెల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు మధుసూదన చారి మాట్లాడుతూ...హామీల అమలుపై చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తోందని, కాంగ్రెస్ సర్కారు హామీల అమలుపై పోరాటం చేద్దామన్నారు. ప్రజలను నమ్మించేందుకు పచ్చి అబద్దాలు చెబుతోందన్నారు. ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందించాలన్న కనీస చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేదని, తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు కాంగ్రెస్ తప్పులను ఎండగడుతూనే ఉంటామన్నారు. దావోస్ పర్యటనలో సీఎం స్థాయిలో రేవంత్ వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, తలదించుకునేలా ఉన్నాయన్నారు. మాటిమాటికీ గత ప్రభుత్వం చేసిన అప్పుల గురించి మాట్లాడే రేవంత్ రెడ్డికి ఈ వేదిక ద్వారా సవాల్ చేస్తున్నామని, అప్పు లేకుండా అభివృద్ధి ఎలా సాధ్యమే రేవంత్ నిరూపించాలని, అప్పులు సృష్టించటం, పేదలకు పంచటం కేసీఆర్ సర్కారుకు తెలుసునన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవంను దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చింది కేసిఆర్ మాత్రమే అని నొక్కి చెప్పారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఉద్యమం చేయకపోతే తెలంగాణ వచ్చేదా ?! ప్రతి పల్లె అభివృద్ధి జరిగేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కారు పనిచేయలేకనే కేసీఆర్ సర్కారుపై నిందలు మోపుతున్నారని దుయ్య బట్టారు. గ్యారంటీలకు ప్రాధాన్యత ఇవ్వని కాంగ్రెస్ సర్కారు, టీఎస్ ను టీజీ గా మార్పుకు, తెలంగాణ తల్లి మార్పునకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. కోటి ఎకరాలకు నీరందించిన ఘనత కేసీఆర్ సర్కార్ దని, రాష్ట్ర వ్యాప్తంగా అధునాతన ప్రభుత్వ ధవాఖానాలు, మెడికల్ కళాశాలలు, అభివృద్ధి కాంగ్రెస్ సర్కారుకు కనిపిస్తాలేవా అని ప్రశ్నించారు. 24 గంటలు కరెంట్ ఇచ్చిన ఘనత బీ ఆర్ ఎస్ సర్కార్ దని, ప్రస్తుతం యూరియా కొరత, రైతుబంధు, కరెంట్ నిరంతర సరఫరాకు దిక్కులేదన్నారు. 100 రోజుల తర్వాత బీఆర్ ఎస్ శ్రేణులు పోరాటానికి సిద్ధం కావాలని సూచించారు. కేసీఆర్ పై రేవంత్ వ్యాఖ్యలు సీఎం స్థాయికి తగవని, రేవంత్ వ్యాఖ్యలను సభ్య సమాజం సహించదన్నారు. బీ ఆర్ ఎస్ అధినేత నిర్ణయించిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని కోరారు. అంతకు ముందు పెద్దపెల్లి పార్లమెంట్ స్థాన టికెట్ కొప్పుల ఈశ్వర్ కే ఇవ్వమని ముక్త కంఠంతో కోరారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్టానానికి నివేదిస్తామని మాజీ స్పీకర్ చారి ప్రకటించారు. జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, డిసిఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, మార్కెట్ చైర్మన్ రాజేశ్, ఎంపీపీ చిట్టిబాబు జెడ్పీటీసీ అరుణ, సీనియర్ నేత భీమయ్య, పలువురు ఎంపీపీలు జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఫిబ్రవరి 7 నుండి 14 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

జగిత్యాల ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):




జిల్లాలో ఫిబ్రవరి 7 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమంలో భాగంగా ధరూర్ లోని ఎస్సీ వాడలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జగిత్యాల జిల్లాలోని 383 గ్రామ పంచాయతీల్లో నిర్వహించడం జరుగుతుందని, అందుకోసం స్పెషల్ ఆఫీసర్లను, పంచాయతీ సెక్రెటరీ లను నియమించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సహకారం, ఎస్ హెచ్ జి యూత్ భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్యంపై ఇంటింటికి అవగాహన కల్పిస్తూ, త్రాగునీటి పైన ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించడం, గ్రామ పంచాయతీ, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారుల సహాయంతో వాటికి సత్వగ పరిష్కార మార్గాలు చూపే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ భూములను గుర్తించి చెట్లు నాటడం జరిగిందని, ఆ చెట్లను ఏ విధంగా కాపాడుకోవాలని, ఈ సంవత్సరం నాటబోయే చెట్ల యొక్క గ్రీన్ యాక్షన్ ప్లాన్ కోసం నర్సరీని పరిశీలించి లోపం ఉన్నట్లయితే సరిద్దడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరం త్రాగునీటి పైన ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులకే కాకుండా గ్రామ పంచాయతీ అధికారులకు కూడా అధికారం ఇవ్వడం జరిగిందని, ఇంటింటికి నల్ల కనెక్షన్ ఉందా లేదా, అది ఎలా పనిచేస్తుంది, నాణ్యత ఉందా లేదా, క్లోరినేషన్ ఏ విధంగా జరుగుతుందని, ప్రభుత్వం ఆదేశాల మేరకు ఓ హెచ్ ఆర్ ట్యాంకులను ప్రతీ నెల 1,11, 21 వ తేదీ శుభ్రం చేయాలని, ఈ పని జరుగుతుందా లేదా అని అధికారులు పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 వ తేదిన ఓ హెచ్ ఆర్ ట్యాంక్ లీకేజీలు ఉన్నాయా, బల్క్ వాటర్ సప్లై ఏ విధంగా జరుగుతుందని, ఇంకా నల్ల కనెక్షన్లు లేని ఇల్లు ఉన్నాయా గుర్తించడం జరుగుతుందని, క్లోరినేషన్ క్రమం తప్పకుండ జరుగుతుందా లేదా వీటన్నింటి పైన ప్రజల్లో అవగాహన కల్పిస్తూ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు , గ్రామ సిబ్బంది, ప్రజల సహకారంతో ఈ రోజు ప్రతి గ్రామాలలో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. సూపర్ వైజరీ అధికారులను, మండల స్పెషల్ ఆఫీసర్లను నియమించి ఈ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసే విధంగా తగిన ఏర్పాట్లు చేస్తామని, రానున్న సమయంలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరాలో ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎస్ హెచ్ జి మహిళలు, గ్రామస్తులు, అంగన్ వాడీలు, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాత రమాభాయి 126వ జయంతి

ధర్మపురి ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



కారణజన్ముడు, ప్రపంచ మేధావి, భారతరత్న నవభారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్, తాను జీవించి ఉన్న 36 సంవత్సరాల కాలంలో భారత దేశ దళిత వర్గాల కోసం ఎనలేని కృషి చేశారని భాజపా యస్సిమోర్చా జాతీయ కార్యదర్శి సోగాల యస్ కుమార్ అన్నారు. మాత రమాభాయి 126 వ జయంతి సందర్భంగా బీజేపీ పట్టణ అద్యక్షులు బెజ్జరపు లవన్ అధ్యక్షతన ధర్మపురి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ..తాను కొవ్వొత్తిలా కరిగిపోతూ కూడా భారతదేశ సకల జనుల కోసం అహర్నిశలు శ్రమించిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు సగభాగమై అండగా నిలవడం ఆమె ఆత్మస్థైర్యానికి నిదర్శనమన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు చదువులోనూ భారత రాజ్యాంగం రాయడంలోనూ చేదోడువాదోడుగా ఉండడం వల్లనే ఈరోజు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులను మనం అనుభవిస్తున్నామన్నారు. భారతదేశ దళిత వర్గాల అణిచివేతకు నిరసనగా ఆత్మగౌరవం కోసం, తన ప్రాణ త్యాగం చేసిన మహనీయురాలు మాత రమాబాయి అంబేద్కర్ గారన్నారు. రక్తహీనత వ్యాధితో మాత రమాబాయి అంబేద్కర్, తన కుమారులు, రమేష్, గంగాధర్, రాజారత్నం, కూతురు ఇందు, మృతి చెందడం భారతదేశ బహుజనులకు తీరని నష్టమన్నారు. నేడు యావత్ ప్రపంచం గర్వించదగ్గ దినమని, మాత రమాబాయి అంబేద్కర్ భారత సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయన్నారు, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం, యస్సిమోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్, అసెంబ్లీ కో కన్వీనర్ బండారి లక్ష్మణ్, యస్సిమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ నరేష్, జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లెర్ల సురేందర్, ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిర్మన్ దాస్ సత్యనారాయణ, బి జె వై ఎం పట్టణ అద్యక్షులు గాజు భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి మండలోజ్ సూరజ్,సోషల్ మీడియా ఇంచార్జీ కాశెట్టి హరీష్, బాకీ అనిల్ సీనియర్ నాయకులు, తోట శ్రీనివాస్, సురేష్, అప్పం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల, సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**ప్రతినెల మొదటి బుధవారం సైబర్ జాగృక్త దివాస్ ప్రత్యేక కార్యక్రమం**

జగిత్యాల/రాయికల్/ కథలాపూర్ ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):





జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాలమేరకు సైబర్ నేరాలు పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగ్రుక్త దివస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి , సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యం అని సైబర్ సెల్ డిఎస్పీ డి. వి రంగ రెడ్డి అన్నారు. అందులో బాగంగా విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆద్వర్యంలో సైబర్ జాగృక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన, నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుత కాలంలో వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్ ట్రాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ యెక్క కార్యక్రమము లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.

# మల్లికుదుర్లలో గ్రామసభ

వేలేర్ ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):

వేలేర్ మండలం మల్లికుదుర్ల గ్రామంలో గ్రామసభ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ఈరోజు మలికుదుర్ల గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ జరగడం జరిగింది గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పారిశుభ్రం పైన ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు ఈ వారం రోజులపాటు జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అన్ని రోడ్లు మురికి కాలువలు గ్రామంలోని ప్రభుత్వ సంస్థలు శుభ్రపరచడం జరుగుతుంది నర్సరీ, ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనం మొదలైన వాటిని అన్నింటిని కూడా పరిశీలించడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి పవిత్ర పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లన్న, అంగన్వాడీలు ఆశాలు, వివో లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# సైబర్ నేరాల, సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**టౌన్ సి.ఐ. నటేష్ గౌడ్**

జగిత్యాల ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలమేరకు సైబర్ నేరాలు పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని టౌన్ హౌస్ ఆఫీసర్ నటేష్ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీవాణి సహకార జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ా%. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి , సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యమని టౌన్ సి ఐ నటేష్ గౌడ్ అన్నారు. అందులో బాగంగా విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆద్వర్యంలో సైబర్ జాగక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన, నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత కాలంలో వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ కార్యక్రమములో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. అధ్యాపకులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం జే. రంగారెడ్డి, సురేందర్, సిరిసిల్ల రాజేంద్ర శర్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరపంటగా ఆయిల్ పామ్‌ను ప్రోత్సహించాలి

- చిగురుమామిడి బొమ్మనపల్లి ఇందుర్తి గ్రామాల్లో కలెక్టర్ పర్యటన
- ఇందుర్తిలో సంపద వనాల పై సంతృప్తి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

చిగురుమామిడి ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



రైతులు వరి పంటసాగు పైననే దృష్టి సారించకుండా అంతర్ పంటగా అయిల్ పామ్ సాగు చేసేలారైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. బుధవారం చిగురుమామిడి మండలంలో అయిల్ పామ్ నర్సరీని, బోమ్మనపల్లి గ్రామంలో ఈజియస్ ద్వారా సాగు చేసిన మామిడి తోటను, ఇందుర్తి గ్రామంలోని సంపద వనాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రైతులు ఎక్కువగా వరిని మాత్రమే సాగు చేస్తారని, అలాంటి వారందరికి అయిల్ పామ్ పంట సాగు వివరాలను, చేకూర్చే లబ్ది గురించి వివరాలను రైతులకు తెలియజేయాలన్నారు. అంతర్ పంటగా అయిల్ పామ్ ను సాగు చేసేలా చూడాలని అన్నారు. అనంతరం బోమ్మనపల్లి గ్రామంలో ఈజిఎస్ ద్వారా 3 ఎకరాలలో 225 మామిడి మొక్కలతో సాగు చేస్తున్న రైతు గంప సతీష్ మామిడి తోటను కలెక్టర్ పరిశీలించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మామిడి తోటను సాగు చేస్తున్న రైతును అభినందించి, రైతు వేదికలలో నిర్వహించే రైతు సమావేశాలలో గంప సతీష్ ద్వారా మామిడి సాగు పై మాట్లాడించాలని సూచించారు. అనంతరం చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని సంపద వనాన్ని సందర్శించి వనాన్ని మరింత అభివృద్ధి పరచాలని అధికారులను అదేశించారు ఇందుర్తిలో మూడెకరాలకు పైగా సంపద వనాలను పెట్టడం అభినందనీయమని అధికారులను అభినందించిన కలెక్టర్ మరిన్ని పళ్ళ మొక్కలను పెంచాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. డిఆర్డిఓ శ్రీలత మాట్లాడుతూ మండలంలో గత 3 సంవత్సరాలలో ఈజియస్ ద్వారా 25 ఎకరాల్లో ఇచ్చిన మామిడి తోట అనుమతులు, పిటింగ్, ప్లాంటింగ్ మరియు ప్రతి మొక్కకు నిర్వహణ ఖర్చులుగా 3 సంవత్సరాల వరకు అందించే 10 రూపాయల సబ్సిడి ఇవ్వడం జరుగుతుందని, ఈ ఏడాది 35 ఎకరాల్లో మామిడి, 1 ఎకరలో నిమ్మ, 56 ఎకరాల్లో అయిల్ పామ్ కొరకు అనుమతులు మంజూరు చేసి పిట్టింగ్, ప్లాంటింగ్ పనులు కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినిత ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, ఎస్సి సంక్షేమ అధికారి నతానియోల్, డిఆర్డిఓ శ్రీలత, యంపిపి వినిత, అడిషనల్ డిఆర్డిఓ సంధ్య ఎంపిడివో నరసయ్య ఎంపిఒ శ్రావణ్ డిప్యూటీ తాసిల్దార్ పార్థసారథి ఈజిఎస్ అధికారి రాజయ్య ఇతర అధికారులు పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణ, వెంకటరమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ దేవాలయంలో భజన

కొడిమ్యాల ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రములోని హనుమాన్ దేవాలయంలో మంగళ వారం రాత్రి 8 గంటల నుండి 9 .30 వరకు శ్రీ రామ జయరామ జయజయ రామ అంటూ భక్తులు భజన కార్యక్రమం చేశారు .హనుమాన్ చాలీసా,దండకం, హారతి అనంతరము అల్పారం తో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయం కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగుల పంపిణీ

మల్లాపూర్ ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం అరికట్టడానికి మల్లాపూర్ పాత బస్టాండ్ ఆవరణలో మహిళలకు జుట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు కనుక సంజీవ్ మాట్లాడుతూ పర్యవరాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్లాస్టిక్ వాడకన్ని నిషేధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పుప్పాల మహేష్, మొర సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారులతో గ్రామ గ్రామాన గ్రామసభలు

చిగురుమామిడి ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):





చిగురుమామిడి మండలంలో 17 గ్రామాలలో బుధవారం ప్రత్యేక అధికారులతో ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. సర్పంచుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా తొలి గ్రామ సభలను అధికారుల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ఈనెల 7నుండి 15 వరకు ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామాల్లో రోజుకు ఒక కార్యక్రమం నిర్వహించాలని గ్రామ సభలో తెలిపారు మండల%శీ%లో నీ ఇందుర్తి గ్రామంలో ప్రత్యేక అధికారి ఎంపిఓ శ్రావణ్ ఆధ్వర్యంలో గ్రామసభ అనంతరం ఎంపీటీసీ అందే స్వప్న గ్రామస్థాయి అధికారులతో కలిసి ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి గ్రామం లోని పలు వార్డులను సందర్శించి పరిశుద్ధంపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. పలు గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో కార్యక్రమాలు చేపట్టారు. ప్రత్యేక అధికారులు ఆయా గ్రామాలలో పరిసరాలను పరిశీలించి, ఊరంతా తిరిగారు. ఈ సందర్భంగా అంగన్వాడీ, నర్సరీ, పాఠశాలలను, పల్లె ప్రకృతి తదితర గ్రామానికి సంబందించిన పరిసరాలను పరిశీలించారు.

## రేగోడు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



రేగోడు ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):

రేగోడు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేగోడు లో బుధవారం పెద్ద శంకరంపేట న్యూ శివ దత్త హాస్పిటల్ వారు ఉచితంగా వైద్య సేవలు నిర్వహించారు, ఈ వైద్య శిబిరానికి ఒక్క 150 మంది పేషెంట్లు బీపీ షుగర్ చెకప్ చేయించుకున్నారు వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు రేగోడు లైన్స్ క్లబ్ చైర్మన్ సంగమేశ్వర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కరిష్మా, అనిల్ కుమార్ గౌడ్ తదితరులు.

## అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు బాలామృతం, ఎగ్స్, టి హెచ్ ఆర్ పంపిణీ

గొల్లపల్లి ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



గొల్లపల్లి మండల కేంద్రంలో సెక్టర్ 2 అంగన్వాడీ కేంద్రంలో ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు బాలామృతం మరియు ఎగ్స్ టి హెచ్ ఆర్ పంపిణీ మండల స్పెషల్ ఆఫీసర్ గొల్లపల్లి పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సాయిబాబా డిఎల్ ఓపి కనక దుర్గ , ఆధ్వర్యంలో టిహెచ్ ఆర్ పంపిణీ చేశారు తల్లులకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ గూర్చి అవగాహన కలిగించినది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మధు, కారోబార్ అంగన్వాడీ టీచర్ సరోజన, అనంతలక్ష్మి ,హరిప్రియ, తల్లులు పాల్గొన్నారు.

# కేసిఆర్ నగర్‌ను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు

### జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మీడియా సమావేశం

### ఇంకా 800 ఇండ్లు పంపిణీకి మిగిలే ఉన్నాయి.

జగిత్యాల ఫిబ్రవరి 07(ప్రజామంటలు):

జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....జగిత్యాల పట్టణ నూకపల్లిలో 4520 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి,520 ఇండ్ల కు పూర్తి స్థాయిలో కరెంట్ స్తంబాలు, ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి, టిఆర్ నగర్ వద్ద 7 కోట్లతో సంపు ఏర్పాటు చేసి, సరస్వతి టెంపుల్ వద్ద ఓవర్ హెడ్ టాంక్ కట్టి పూర్తి స్థాయిలో నీళ్ళు ఇవ్వడం జరిగింది. 4000 వేల ఇండ్ల కు 14 కోట్ల 80 లక్షల తో మిషన్ భగీరథ ఇన్ ట్రా పైప్ లైన్ పనులు దాదాపు పూర్తి కావచ్చింది. మౌలిక సదుపాయాలు సీసీ రోడ్లు, సెప్టిక్ ట్యాంక్, డ్రైనేజీ ల నిర్మాణం కోసం మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో 25 కోట్ల నిదులు మంజూరు చేయటం జరిగింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జగిత్యాల లో కెసిఆర్,కవితక్క,కేటీఆర్ ల సహకారం తో 240 కోట్ల తో 4520 డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం చెప్పట్టడం జరిగింది. దేశంలో ఎక్కడా ఇంత పెద్ద మొత్తం లో ఎక్కడా నిర్మాణం చేయలేదు అని అన్నారు. కెటిఆర్ భూమి పూజ చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఎమ్మెల్యే హెూదాలో పాల్గొన్నారు. గతంలో ఎప్పుడూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సందర్శించిన సందర్భం లేదు.. నిన్న సందర్శించి 3 నెలలలో పూర్తి చేస్తామని చెప్పడం పత్రికల్లో చదివాం. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా జనవరి లో కలవడం వారు అధికారులకు నిధుల మంజూరుకు సిపార్స్ చేయటం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల పథకం 2009 లో నుకపల్లి లో 100 ఎకరాల్లో స్థలం సేకరించి, ప్రారంభించడం జీవన్ రెడ్డి గారు చేసిన చాలా పెద్ద తప్పు అని అన్నారు. మౌలిక వసతులు లేని ప్రాంతం లో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం,అక్కడ స్థలం సేకరించడం వల్ల లబ్ది దారులకు మౌలిక సదుపాయాలు లేక అక్కడికి వెళ్ళ లేని పరిస్తితి. గత ప్రజా ప్రతినిధులు ధరూర్ క్యాంప్ లో 260 ఎకరాల్లో మంచి స్థలం సేకరించినా ఉపయోగించుకోలేదు.



### పేద ప్రజలకు నూకపల్లి లో కేటాయించడం మీ తప్పే...

చల్ గల్ లో జీవన్ రెడ్డి రాజకీయాలకు రాకముందే వలంతరి క్షేత్రం ఉందని, చల్ గల్ లో కూడా ఇందిరమ్మ ఇండ్లు ఏర్పాటు అవకాశం ఉన్నా స్వార్థ పూరితంగా నుకపల్లి లో ఏర్పాటు చేశారని అన్నారు. 75 సం,రాలలో 42 సం. రాలు మీరే జగిత్యాలలో అధికారంలో ఉన్నారు కదా ఎన్ని ఇండ్లు పేదల కోసం కట్టించారు చెప్పాలి అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పక్కన పెట్టడం అనేది తప్పు,అగ్గి పెట్టె లాంటి ఇందిరమ్మ ఇల్లు స్థానంలో పెదలు ఆత్మ గౌరవంతో ఉండాలని డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2014 లో డబల్ బెడ్ రూం ఇండ్ల ప్రాజెక్ట్ శంకుస్థాపన డబల్ బెడ్ ఇండ్ల నిర్మాణం తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కల... జే ఎన్ టి యు, న్యాక్ కేంద్రం సైతం గుట్ట లల్లో ఏర్పాటు పూర్తిగా జీవన్ రెడ్డి వైఫల్యమే. డబల్ బెడ్ రూం కాంట్రాక్టర్ పని వదిలి వెళ్తే, కరోనా వల్ల కొంత ఇబ్బంది అయినా ఇండ్ల నిర్మాణం పూర్తి చేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,హౌసింగ్ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి లను ఎమ్మెల్సీ రమణ తో వెళ్లి కలవడం,నిదులు మంజూరు చేయాలని కోరడం జరిగింది.

### కేసిఆర్ నగర్ ను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు.

ఇంకా 800 ఇండ్లు పంపిణీకి మిగిలే ఉన్నాయి. కొంత మంది అర్హులు ఉన్నా కూడా సాంకేతిక కారణాలతో ఇల్లు పొందలేని పరిస్తితి ఉందని పరిష్కరించాలని కోరడం జరిగింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పై రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంక్ లో ఉన్న 3920 కోట్ల విలువైన లోన్ లను మాఫీ చేసిన ఘనత కెసిఆర్ ది. ఇందిరమ్మ ఇళ్లలో మీ హయాంలో ఇచ్చిన నాడు నుకపల్లి లో ప్రజలు ఉండే పరిస్తితి ఉందా, ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. ఏనుగు పోయి తోక మిగిలినట్లు ఎన్నికల కోడ్ వల్ల డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కొంత ఆలస్యం అయ్యింది అన్నారు. 22 కోట్లతో మిషన్ భగీరథ పనులు జరుగుతున్నాయి. 520 ఇండ్లకు రోడ్డు కోసం మీ హయాంలో ఒక దాత ఇచ్చిన భూమి నేడు ఆక్రమించారు. మాజీ మంత్రి దీనిపై స్పందించాలి. రోడ్డు కు పరిష్కారం చూపాలి అని డ్రైనేజీ సమస్య కు పరిష్కారం లభిస్తుంది అని అన్నారు. డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం లో గతం లో ఎన్నడు లేని సమీక్షలు,సందర్శనలు ఇప్పుడు ఎందుకు అని ప్రశ్నిస్తున్నా. ఎంపి ఎన్నికలు దృష్ట్యా ఓట్ల రాజకీయం చేయవద్దు అని హితవు పలికారు. ఇందిరమ్మ ఇళ్లకు ఆపాము అని అనడాన్ని ఖండిస్తున్నా ప్రజలు మీకు సరిపడా అవకాశాలు ఇచ్చారు. ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్తితి లేదు. జగిత్యాల పట్టణంలో ప్రజలు బి అర్ ఎస్ పార్టీ కి పట్టం కట్టారు. మిమ్మల్ని ఓట్ల రూపంలో తిరస్కరించారు అని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా పేద వారి ఇండ్ల నిర్మాణానికి, వారు అక్కడ నివసించడానికి సహకరిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు ఓల్లెం మల్లేశం, కౌన్సిలర్ లు బొడ్ల జగదీష్, జుంబర్తి రాజ్ కుమార్, అల్లే గంగసాగర్, నాయకులు సింగ రావు, అడువాల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## 278 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టుకున్న పోలీసులు

భీమదేవరపల్లి ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



ముల్కనూర్ పరిసర ప్రాంతాల్లోని గ్రామాల్లో అక్రమంగా బియ్యాన్ని కొనుగోలు చేసి తరలిస్తున్న సందర్భంలో, బుధవారం పక్కా సమాచారంతో ప్రజల వద్ద నుండి సేకరించిన దాదాపు 278 క్వింటాల పిడిఎస్ బియ్యంను నలుగురు వ్యక్తులు మహారాష్ట్రకు తరలిస్తుండగా ములుకనూరు గ్రామ శివారులో పోలీస్, విజిలెన్స్ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు లారీని తనిఖీ చేయగా, అందులో 278 క్వింటాల పిడిఎస్ బియ్యం దొరికాయి. అందులో ప్రయాణిస్తున్న లారీ డ్రైవర్ ను, క్లినర్ ను విచారించగా, సుంచు నాగరాజు, మాడిశెట్టి భాస్కర్, తుకారాం, కోటెల రాజకుమార్, కుంబ్లీ గ్రామానికి, బియ్యాన్ని హన్మకొండ, వరంగల్ జిల్లాలోని గ్రామాల నుండి సేకరించి దొంగతనంగా తరలిస్తుండగా, తరలించుచుండగా బుదవారం పట్టుకున్నారు. పౌర సరఫరా అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలియజేశారు.

## జగదాలయం ఆధ్యాత్మిక భక్త బృందం ఆధ్వర్యంలో "అహెూరాత్ర హనుమాన్ చాలీసా అఖండ పారాయణం"

జగిత్యాల ఫిబ్రవరి 07( ప్రజామంటలు):





అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ జరిగిన సందర్భంగా, జగదాలయ ఆధ్యాత్మిక భక్త బృందం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో వాసవీ గార్డెన్స్ లో,3 రోజుల పాటు జరిగే కార్య క్రమాలలో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు అఖండ అహెూరాత్ర హనుమాన్ చాలీసా పారాయణము, స్థానిక శ్రీలక్ష్మీ గణేష్ మందిరం సత్సంగ సభ్యులచే ప్రారంభం, హనుమాన్ ధ్వజ ప్రాణ ప్రతిష్ఠ, మన్యు సూక్త హనుమాన్ యాగం, ఆనంతరం అన్నదాన%శీ% జరింగింది. లక్ష తమలపాకుల అర్చన, హనుమాన్ చాలీసా పై స%శీ%తోష్ కుమార్ శాస్త్రి ప్రవచనం జరిగింది. వందలాది మంది మహిళలు, భక్తులు అఖండ సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బ్రాహ్మణ వీధి హరిహరాలయం హనుమాన్ చాలీసా భక్త బృందం నిర్వాహకులు సంగనభట్ల నరేందర్ శర్మ, సామూహిక హనుమాన్ చాలీసా కార్యక్రమం కొనసాగింది. నిర్వాహకులు, కోటగిరి శ్రవణ్ కుమార్, మార కైలాసం, చెట్ల చంద్ర శేఖర్, బోనగిరి రామనారాయణ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ముక్రం



జగిత్యాల ఫిబ్రవరి 07(ప్రజామంటలు):

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగాచేపట్టిన బంధును విజయవంతం చేయాలని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం కోరారు. ఈమేరకు బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం భవన నిర్మాణ జిల్లా కార్యదర్శి రామిల్ల రాంబాబు లు కలిసి, సమ్మె నోటీసు ఇచ్చారు. ఈనెల 16న కార్మికుల సమ్మెలోఅన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు కిరణ్, మహేష్, దేవదాస్, రమేష్, రాములు, అతిక్, ధర్మయ్య, సమీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ ప్రభంజనం మాస పత్రిక కరపత్రం ఆవిష్కరణ



జగిత్యాల ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోతె రోడ్ లో ఉన్న రేణుకా ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో బుధవారం గౌడ ప్రభంజనం జాతీయ మాస పత్రిక కరపత్రం ను గౌడ సంఘం నాయకులు, గౌడ కులస్తుల ఆద్వర్యంలో ఆవిష్కరుంచారు. ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు, మాజి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ డా గొల్లపెల్లి చంద్ర శేఖర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల తిరుపతి గౌడ్, ఎలక్ట్రిసిటి డిపార్ట్మెంట్ జూనియర్ అకౌంట్స్ రిటైర్డ్ ఆఫీసర్ కాసారపు లక్ష్మినారాయణ గౌడ్, పలువురు గౌడ సంఘం నాయకులు గోపా నాయకులు కలిసి ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా డా గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్ ల ఐక్యతకు కృషి చేయడానికి గౌడ హక్కుల సాధన కొరకు పత్రక తీసుకుని రావడం ఎంతో అభినందనీయమన్నారు. దాని రూపకల్పనకు పాటుపడుతున్న గౌడ ప్రభంజనం జాతీయ మాసపత్రిక ఎడిటర్ మంద వేణుగోపాల్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. తనవంతు సహకారం ఎప్పటికి అందిస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల గౌడ సోదరులు సహకరించాలని పత్రిక అబివృద్ధికి పాటు పడాలని కోరారు. అనంతరం డా గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్,గౌడ సంఘం నాయకులకు, గోపా నాయకులకు ఎడిటర్ మంద వేణుగోపాల్ గౌడ్ పలువురు గౌడ నాయకులు శాలువాలతో ఘణంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ఉపాధ్యక్షుడు బాలుసాని సత్తయ్య గౌడ్, కొత్తకొండ అంజయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ నాగుల కిషన్ గౌడ్, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ నేరెల్ల వెంకన్న గౌడ్, ఉత్కం సాయగౌడ్, చిలువేరి గంగాధర్ గౌడ్, గొల్లపెల్లి ప్రసాద్ గౌడ్, నాగుల భాస్కర్, సీపెల్లి రవీందర్ గౌడ్, ఏఈవో సుల్తాన్ రవి, గొల్లపెల్లి సత్యం గౌడ్, గొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, గొల్లపెల్లి లక్ష్మి నారాయణ గౌడ్, చీఫ్ అడ్వైజర్ లు గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్, గొల్లపెల్లి వెంకట రమణ గౌడ్, టెక్నికల్ అడ్వైజర్ మంద సాగర్ గౌడ్, రాజన్న గౌడ్, పలువురు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### జిల్లా మెడికల్, హెల్త్ అధికారికి విజ్ఞప్తి

జగిత్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07(ప్రజామంటలు):



నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్ లో కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్న మాకు రేగులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి పుప్పాల శ్రీధర్ కు విజ్ఞప్తి చేశారు. జాతీయ హెల్త్ స్కీమ్ లో పని చేస్తున్న స్టాఫ్ నర్సుల వేతనం రూ.లు 29,900 ఇస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం గా మార్చి రూ. 44,600 చెల్లించాలని కోరారు. సెక్యూరిటీ గార్డ్ లకు సమాన పనికి సమాన వేతనం కింద రూ. 19,000 చెల్లించాలన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ లకు, ఓ.టి. అసిస్టెంట్ లకు, కాంటీన్ జెంట్ లకు కూడా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. తక్కువ జీతాలలో పని చేస్తున్న వారందరికి రాష్ట్ర ప్రభుత్వం పి.ఆర్.సి. ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ డి.ఏ. చెల్లించి, సర్వీసులను క్రమబద్ధీకరించాలని కోరారు.

prajamantalau daily pages (08-02-24)F_times of varha main (13-2).qxd 2/8/2024 6:01 AM Page 7



# ఆసుపత్రి సిబ్బంది సమస్యలను తీర్చాలి

## పబ్లిక్ హెల్త్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గం

సికింద్రాబాద్ ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం బుధవారం ఏర్పాటైంది. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బొందుగుల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రుల్లో పనిచేసే పేషంట్ కేర్, శానిటేషన్, తదితర విభాగాల సిబ్బందికి ప్రతినెలా క్రమం తప్పకుండా జీతాలను చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జీతాలతో పాటు సిబ్బందికి పీఎఫ్, ఈఎస్ఐ జమచేయాలని, పే స్లిప్పులు కూడ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా 3 రోజులు సెలవులు ఇవ్వాలన్నారు. పనికి తగ్గ వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సిబ్బందికి ప్రభుత్వమే నేరుగా జీతాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ప్రమీల, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కే. వేణుగోపాల్ గౌడ్, శ్రీనివాస్, బి.ప్రకాశ్, సత్యనారాయణ గౌడ్, జ్ఞానేశ్వర్, రామేశ్వరీ, సత్యనారాయణ గౌడ్ లు పాల్గొన్నారు.

### గాంధీ ఆసుపత్రి నూతన కార్యవర్గం:

ఐఎన్టీయూసీ గాంధీ విభాగం నూతన అద్యక్షుడిగా ఎం. శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా కే.రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వెంకటరత్నం, కోశాధికారిగా జీ.అంజయ్య, అనురాధ మాలతి లు ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా ఎం.జ్ఞానేశ్వర్, ఎండీ. షబ్బీర్ పాషా, లింగయ్య, జ్యోతి, వజ్రమ్మ, దుర్గా లు ఎంపికయ్యారు. సహాయ కార్యదర్శులుగా ఆరుగురు, కార్యవర్గ సభ్యులుగా ఆరుగురు, ప్రచార కార్యదర్శులుగా ఆరుగురు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



మండల పరిధిలోని వర్షకొండ గ్రామంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మండల తహసిల్దార్ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈనెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు చేయవలసి పరిశుభ్రత కార్యక్రమం గురించి తెలపడం జరిగింది. గ్రామంలోని మూడో వార్డు ఎస్టి కాలనీ లో మంచినీటి సమస్య గురించి పదో వార్డులో మరియు ఎస్సీ కాలనీలో మురికి కాలువ సమస్య డ్రైనేజ్ నిర్మాణం చేయాలని ప్రత్యేక అధికారి ప్రసాద్ కి వినతి పత్రం ఇచ్చారు. కోమటి కొండాపూర్ వెళ్లే రోడ్డుకు గ్రామానికి దగ్గరలో ఉన్న స్మశాన వాటికను అక్కడి నుండి తీపియాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి తహసిల్దార్ ప్రసాద్ ఎంపిటిసి పొనుకంటి చిన్న వెంకటి కార్యదర్శి రాకేష్. అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్, బిఎల్ఓ లు, నాయకులు దొంతుల తుకారాం, మంగిలి పెల్లి లక్ష్మణ్, బాయ్ లింగారెడ్డి, గుజ్జరి ప్రకాష్, మంగిలిపెల్లి శైలేష్, నారా రాజేష్, దశ గౌడ్, తోకల శేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ పారిశుద్ధ్యం ప్రత్యేక స్పెషల్ డ్రైవ్

గొల్లపల్లి ఫిబ్రవరి 07(ప్రజామంటలు):




గొల్లపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని వాడల్లో పాదయాత్ర లు నిర్వహించి ప్రజా సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మురికి కాలువలను, పారిశుద్ధ పనులను అధికారులు పరిశీలించారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గుర్తించిన ప్రజా సమస్యలను దృష్టికి తీసుకెళ్లి సమస్యల్లో పరిష్కారానికి కృషి చేస్తామని ప్రత్యేక అధికారులు. గ్రామాల్లో పరిస్థితి పనులను పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ప్రత్యేక అధికారులు సిబ్బందిని హెచ్చరించారు. పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ ఆవుల సత్యం తాసిల్దార్ మహమ్మద్ ఆరిఫోద్దిన్, డిఎల్ఓపి కనకదుర్గ, ఎంపీడీవో నవీన్ కుమార్ ఏవో కరుణ, ఎంపీఓ సురేష్ రెడ్డి, ఎంఈ ఓ జమున దేవి, మండల వైద్యాధికారి నరేష్, మండల పశువైద్యాధికారి రవీందర్, ఏటీఎం త్రివేణి వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమ్మక్క, సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ

### చైర్మన్ గా మాడుగుల వీరస్వామి

భీమదేవరపల్లి ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



మండలంలోని ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ గా మాడుగుల వీరస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సమ్మక్క సారక్క జాతర ఉత్సవ కమిటీ నియామకం జరిగింది. ఈ సందర్భంగా సమ్మక్క, సారక్క దేవతలకు కొబ్బరికాయలు కొట్టి జాతర పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ మాడుగుల వీరస్వామి మాట్లాడుతూ%ొ%. ఈ కమిటీకి సహకరించిన మంత్రి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రికి సమ్మక్క సారక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కమిటీ డైరెక్టర్లుగా రుద్రాక్ష సమ్మయ్య, దొంతర బోయిన రవి, సాతూరి రాజమౌళి, కొత్తపల్లి సమ్మయ్య, కాసగోని లలిత, జక్కుల ప్రకాశం, కొదురుపాక శ్రీనివాస్, మాచర్ల సదానందం, చాగంటి వేంకటేశ్వర్లు, గుడికందుల సమ్మయ్య, పెంటపూర్తి వీరారెడ్డి, మాడుగుల గోపి, శ్రీరామోజు సమ్మయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, ఎంపీడీవో భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగురి రాజు, ఆదరి రవి, చిదురాల స్వరూప, గ్రామపంచాయతీ ఈవో పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డిని కలిసిన జగిత్యాల విఆర్ఎ ల బృందం. వారి సమస్యలు తీర్చాలని విజ్ఞప్తి

## ఇఫ్కో సంస్థ వారి ఫీల్డ్ డే కార్యక్రమం

కోరుట్ల ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):




కోరుట్ల పట్టణంలోని యేకిన్ పూర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఇఫ్కో సంస్థ వారు నానో యూరియా అలాగే డి.ఎ.పి వాడకల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం ఇఫ్కో సంస్థ మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ... ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ (ఇఫ్కో) అనేది ఎరువులను తయారు చేసి మార్కెట్ చేసే భారతీయ సహకార సంస్థ. 1967లో స్థాపించబడింది అలాగే న్యూ ఢిల్లీలో ప్రధాన కార్యాలయం ఉంది, ఇది ప్రపంచంలోని అతిపెద్ద సహకార సంస్థలలో ఒకటి, దాదాపు 35 వేల సభ్యుల సహకార సంఘాలు 50 మిలియన్లకు పైగా భారతీయ రైతులకు చేరువయ్యాయి. భారతదేశం అంతటా ఇఫ్కో ఐదు ప్లాంట్లు మరియు 20 కి పైగా రాష్ట్ర కార్యాలయాలను కలిగి ఉన్నాయని తెలిపారు.ఆనంతరం రైతులతో యూరియా వాడకం పై అవగాహన కల్పిస్తూ వారు మాట్లాడుతూ... రైతులు అధికంగా మోతాదుకు మించి యూరియా గుళికలు వాడడం ద్వారా గుళికలు నేరుగా పంట పొలానికి చేరడం లేదని, గుళికలు వేసిన తరువాత ఆ గుళికలు గాలిలో అలాగే నీటిలో కలిసి 40 శాతం వరకు ఆవిరైతున్నయని, అలాగే వాటి ద్వారా పంటకి ఎక్కువగా పురుగు రావడం జరుగుతుందని తెలిపారు.అలాగే యూరియా ఎక్కువ వాడకం వలన పంట దిగుబడి తగ్గి భూమిలోని పోషకాలు వంటివి నసించి పోతున్నయన్నారు.నానో యూరియా (లిక్విడ్) వరి పంట వేసిన 30 రోజుల నుండీ పిచికారి చేయొచ్చని ఇలా చేదం వలన వరి పంట ఆకుల పై పడటం వలన రైతులకు ఎటువంటి నష్టం జరగదని, దీనిని పురుగు మందులో కూడ కలిపి పిచికారి చేసుకోవచ్చని, ఇలా నానో యూరియా వాడటం ద్వారా వరి దిగుబడి పెరుగుతుందన్నారు. అలాగే డి.ఎ.పి ని కూడ పిచికారి చేసుకోవచ్చని, ఇఫ్కో కంపెనీలో పురుగు మందు అలాగే అగ్గితెగులు, ఉల్లికోడు, దోమ కాటు వంటి వాటికి కూడ మందులు అందుబాటులో ఉన్నాయని రైతులకు వివరించి చెప్పారు. ఆనంతరం పాక్స్ ఛైర్మెన్ మాట్లాడుతూ.... ఇఫ్కో మేనేజర్ చెప్పిన విధంగా నానో యూరియా వాడకం వలన వరి పంటలో మంచి దిగుబడిని పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమములో ఇఫ్కో మేనేజర్ శ్రీధర్, ప్రాథమిక సహకార సంఘం సీఈఓ. బాబా, ప్యాక్స్ ఛైర్మెన్ సింగిరెడ్డి నర్సారెడ్డి, డైరెక్టర్ లు పి. నర్సారెడ్డి, వి. సాగర్ అలాగే రైతులు పాల్గొన్నారు.

## చంటయ్యపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఏఈ రాజమల్లారెడ్డి



భీమదేవరపల్లి ఫిబ్రవరి 07 (ప్రజామంటలు) :

గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులుగా నియమించిన నేపథ్యంలో మండలంలోని చంటయ్యపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజామల్లారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రామంలో ప్రత్యేక పారిశుధ్యం కార్యక్రమంలో పాల్గొని గ్రామాన్ని పరిశుభ్రతలో ప్రథమంగా నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి ఓదెలు, అంగన్వాడి టీచర్ ఎర్రబెల్లి రమాదేవి, ఆశా కార్యకర్త స్వరూప, గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ తో పాటు ,గ్రామపంచాయతీ సిబ్బంది బ్రహ్మచారి, రాజయ్య,విమల తదితరులు పాల్గొన్నారు.

## రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు



గొల్లపల్లి ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):

గొల్లపెల్లి మండలం కేంద్రం లో డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యూవజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నర్సాపురం రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొని రమాబాయి చేసిన త్యాగాలను అంబేద్కర్ ఉన్నత చదువులను చదివిచి దేశ ప్రజలకు వెలుగు నింపుటకు ఎనలేని కృషి చేసారు అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నర్సాపురం రవీందర్, అంకం భూమయ్య, కొంద్ర తిరుపతి, గొల్లపెల్లి పట్టణ అధ్యక్షులు గంగాధర మధుసూదన్, గుండా ప్రశాంత్, చెవులమద్ది మల్లేష్, దాసరపు సదానందం, చెవులమద్ది అజయ్, తుడుం వెంకటేష్, జెరిపోతుల అంజీ బాబు, తుడుం కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## 'మన ప్రెస్ క్లబ్' నూతన కార్యవర్గం ఏర్పాటు

### అధ్యక్ష కార్యదర్శులుగా ఉరుమడ్ల శ్రీనివాస్, అల్లె రాము

కోరుట్ల ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):



మన ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకొని సంవత్సరం గడచినందున నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఉరుమడ్ల శ్రీనివాస్ అల్లె రాము, ఉపాధ్యక్షులుగా పెడిమల్ల రాజు లను కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. త్వరలోనే పూర్తిస్థాయి కార్యవర్గం విస్తరణ ఉంటుందని మన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కటుకం గణేష్, నీలి అనిల్ కుమార్ లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిజం విలువలతో కూడిన వృత్తి అని దీనిని గౌరవిస్తూ సమాజంలో జరిగే అవినీతి అక్రమాలను వెలికి తీసి ప్రజలకు సమాజానికి మధ్య మీడియా పనిచేస్తుందని నిరూపిస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గంగుల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి ధర్మేందర్, కొండ్లేపు అర్జున్, ఎన్నమనేని మదన్మోహన్, గిన్నెల శ్రీకాంత్, వన తడుపుల నాగరాజు, సైదుగంగాధర్, గుడిసె కోటేష్, కత్తి రాజ్ శంకర్, దయా మదన్, వనతడుపుల మహాతేజ, తుమ్మల శేఖర్, సంఘ మహేష్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్

భీమదేవరపల్లి ఫిబ్రవరి 07 (ప్రజామంటలు) :



మంగళవారం మృతి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బుర్ర సమ్మయ్య తల్లి సుశీల మృతి చెందడంతో కుటుంబాన్ని హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ పరామర్శించి ఓదార్చారు. మండలంలోని కొత్తకొండ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు బుర్ర సమ్మయ్య తల్లి మృతి చెందిన వార్త తెలవడంతో మండలంలో జరిగిన కార్యకర్తల సమావేశం అనంతరం సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ తో పాటు జెడ్పిటిసి వంగ రవీందర్ మాజీ దేవస్థానం చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి కొత్తకొండ ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, ధర్మారం మాజీ ఉపసర్పంచ్ గూడెల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com